తిరుత్తని ఆలయంలో
హరిజనులకు ప్రవేశం
3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

ఈ వారం - పెన్నర్
బ్రాక్వే వ్యాఖ్యలు
---2 వ పేజీ

316678

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 THURSDAY 10th October 1946 No. 161 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

జిన్నా - నెహ్రూ సంప్రతింపులకు ఆధారమైన భోపాల్ ప్రతిపాదన

"లీగ్ ముస్లింల ప్రతినిధి సంస్థ అని కాంగ్రెస్ అంగీకరించాలి"

ఢిల్లీ మంతనాలలో నూతన పరిణామం

న్యూఢిల్లీ, అక్టోబరు 8: "ఈ సంప్రతింపులఫలితం ఇక రెండుమూడు రోజుల్లో తెలిసిపోతుంది." అని భోపాల్ నవాబుగారు ఈ రాత్రి 9 గంటల ప్రాంతాల పత్రికావిలేఖరులకు చెప్పారు. అప్పుడే ఆయన గాంధిజీ బసనుంచి వచ్చారు.

ఈరోజు జిన్నా-నెహ్రూ సమావేశం జరగకపోయినా ఇతర నాయకుల సమాలోచనలు నిర్విరామంగా ఉదయంనుండి రాత్రి పది గంటలవరకూ సాగుతూనే ఉన్నాయి.

భోపాల్ నవాబుగారు ఈరోజున గాంధిజీని మూడుదఫాలు కలుసుకున్నారు. జిన్నాగారిని రెండుమార్లు కలుసుకున్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ సబ్‌కమిటీ సమావేశం గాంధిజీబసలో రాత్రి 9 గంటల వరకూ జరిగింది. జిన్నా, నెహ్రూలకు కుదిరిన సమాధానంపై ఒప్పందం మరతులను వివరిస్తూ ఒక ప్రకటన ఈసమావేశములో తయారైనట్లు తెలుస్తున్నది. ఈ ప్రకటన జిన్నా, జవహర్లాల్ జాయింటు సంతకాలపై వెలువడుతుందని ఇక్కడ అనుకుంటున్నారు. ప్రకటన ముసాయిదాను భోపాల్ నవాబుద్వారా జిన్నాగారికి అందచేస్తారని తెలుస్తున్నది.

రేపు తిరిగి లీగ్ కార్యవర్గం సమావేశం అయ్యేవరికి ఈప్రకటన ప్రతి జిన్నాగారికి అందగలదనీ, కార్యవర్గం చర్చించి ఆమోదించినతరువాత జిన్నా-నెహ్రూ సమావేశము జరుగగలదనీ, అనంతరం ఈప్రకటన ఉభయుల జాయింటు ప్రకటనగా బహిరంగం చేయబడుతుందనీ తెలుస్తున్నది.

బుధవారం సాయంకాలానికి, ఈపక్షం రోజుల సంప్రతింపుల ఫలితాలను వివరిస్తూ జిన్నా-నెహ్రూలు తమ జాయింటు ప్రకటనచేయ కలుసుకొనారని విషయజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. లేకుంటే గురువారం నాటికైనా విషయం వెల్లడికాగలదను కొంటున్నారు.

సంప్రతింపుల వివరాలు

భోపాలు నవాబుగారు ఉదయం గాంధిజీని వాల్మీకి మందిరంలో కలుసుకున్నారు. దాదాపు 1 గం సేపు మహాత్ముని తో

(4-వ పేజీ చూడుడు)

ఢిల్లీ సంప్రతింపుల సఫలతకై అందరూ దైవప్రార్థన చేయాలని గాంధిజీ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 8: కాంగ్రెసు - లీగ్ రాయబారాలు సఫలం కావాలని అందరూ ప్రార్థించవలెనని గాంధిజీ ఇవాళ ప్రార్థనానంతర ప్రసంగంలో ఒక హెచ్చరిక చేశారు. ఈరోజు తానేమీ కొత్త విశేషాలు చెప్పలేనని, కాలగర్భంలో ఏమున్నదీ ఎవ్వరూ చెప్పలేరని గాంధిజీ అన్నారు. మరికొంతకాలం బాధలుపడాలని భగవంతుని ఇచ్ఛ కావచ్చునని అంటూ అలాగైతే బాధల సహించడానికి అందరూ సిద్ధంగా ఉండాలని చెప్పారు. అందరూ సోదరులవలె శాంతంగా జీవించాలని దీక్షపూనితే కాంగ్రెసూ - లీగూ సమాధానానికి రాక తప్పదన్నారు.



గాంధిజీ ప్రసంగం పూర్తిపాఠం:

"మీరు మనస్ఫూర్తిగా శాంతిని కాంక్షించుతూ ఉంటే, ఆకాంక్ష మీహృదయాంతరాలనుండి వచ్చివుంటే, మీకు భగవంతునిలో విశ్వాసంఉంటే, ప్రజలిప్పటివలెఅమానుషంగ ప్రవర్తింపక నాగరికులవలె నడచుకొనుటకు దోహదంచేయు కాంగ్రెస్‌లీగ్ సమాధానం కుదరాలనీ ప్రస్తుతం జరుగుతూవున్న సంప్రతింపులు సఫలంకావాలనీ మీరు భగవంతుని ప్రార్థించాలి. యూరప్ కాని ప్రపంచంలోని మరే ఇతర ప్రాంతంగాని ఏలాంటి జీవితవిధానాన్ని అనుసరించినా భారతీయులు మాత్రం పశుప్రాయం కారాదని నేను కోరుతూఉన్నాను. ఓనాడు మీకు నే నేమీ వార్తలు తెలుపలేను. కాలగర్భంలో ఏమివున్నదీ ఎవ్వరూ చెప్పలేరు. మనం ఇంకా బాధలుపడాలని భగవంతుని కోరికఅయి వుండవచ్చును. అలాగైతే బాధల సహించడానికి మనం తయారు కావాలి అయితే ఒక్కవిషయం మీరు గుర్తించాలి. మానవునిచేష్టలు అతని మానసికస్థితినిబట్టి ఉంటవి. ఓనాడికక్కడచేరిన మీరు భారతప్రజాబాహుళ్యంతో చూస్తే సముద్రంలో నీటిమక్కవలె ఉన్నారు. కాని ప్రతివాడూ తన సోదరునితో శాంతంగా జీవించాలని కోరితే కాంగ్రెసూ, లీగూ సమాధానానికి రావాలి.

"రాజప్రతినిధి బ్రిటిష్‌మంత్రివర్గంనుండి ఉత్తరువులను పొందుతూ ఉండాలి. నిజమే; అయినా అతడు నిరంకుశాధికారే. కాని భారతనాయకులు ప్రజాప్రతినిధులు. ప్రజల ఇష్టప్రకారమే వారు నడుచుకోవాలి. పని చేయాలి.

"కనుక మనస్సులనుండి ద్వేషాగ్రహములు పారదోలవలసిందనీ, నాయకులకు వివేకం ప్రసాదించవలసిందనీ దేవుని ప్రార్థించాలి. అప్పుడు భారతదేశం స్వాతంత్ర్యాన్ని, ఐక్యతనూ పొందకలుగుతుంది. పోట్లాడుకోవడం, ఒకరినొకరు చంపుకోవడం మానివేస్తే అందరూ స్వతంత్రులౌతారు. స్వతంత్రభారతదేశములో చేయవలసినపని చాలా వుంది. ఈరోజున మనకు తిండిలేదు. దిగంబరులంగా ఉన్నాం. లంచగొండితనం, అవినీతి, 'దొంగబజారు' విపరీతంగా ఉన్నాయి. ఇవన్నీ పోవాలి. అప్పుడు మనం కోరుకుంటూన్న నూతన వ్యవస్థను స్థాపింపగలం"

చైనా అంతర్యుద్ధ విరమణానికి కమ్యూనిస్టుల అసమ్మతి

శాంతిస్థాపనా ప్రయత్నాలు విఫలమైనట్లు మార్షల్ కార్యాలయ ప్రకటన

నాన్‌కింగ్, అక్టోబరు 8: తిరిగి రాజీ సంప్రతింపులు ప్రారంభించడానికి గాను పదిరోజులపాటు అంతర్యుద్ధాన్ని విరమింపవలసిందని అమెరికా రాయబారి చేసిన సూచనను కమ్యూనిస్టు సేనాని చూఎన్‌లీ తిరస్కరించారు. చుంకింగ్ ప్రభుత్వం తన సేనల మార్చుకొనుటకు కొంతవ్యవధి సంపాదించాలనే సంకల్పంతోనే సేసిన ఎత్తే ఇది అని ఈయన ప్రకటించాడు.



అంతర్యుద్ధాన్ని ఆపుచేయుటకు జరిగిన ప్రయత్నములుఅన్నీ విఫలమైనవని అధికారులు భావిస్తున్నారు.

చూఎన్‌లీ యుద్ధ విరమణకు సమ్మతింపనిమాట వాస్తవమే అని జార్జి మార్షల్ ప్రకటించాడు.

తనకూ చైనాపక్ష ప్రతినిధులకూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను మొదటిసారిగా జనరల్ మార్షల్ ఈరోజున బహిరంగంచేశాడు. శాంతిస్థాపనకవకాశాలున్నాయని కొందరు అనుకొంటున్నారు.

మార్షల్ ప్రకటన

చైనాలో ఉభయపక్షాలమధ్య శాంతిస్థాపన యత్నం విఫలమైందని జనరల్ జార్జి మార్షల్ అమెరికన్ రాయబారి బైటన్ స్టూవార్టు ప్రకటిస్తున్నారు. తను ప్రతిపాదనను కమ్యూనిస్టులు తిరస్కరించారట.

భోపాల్ దౌత్యం

గాంధి, జిన్నాలతో చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 9: భోపాల్ నవాబుగారు ఈ ఉదయం గాంధిజీని తిరిగి కలుసుకున్నారు.

గాంధిజీని కలుసుకొన్న తర్వాత తిరిగి జిన్నాతో భోపాల్ నవాబు రెండుగంటల సేపు సంప్రతించాడు.

లీగు కార్యవర్గం ఈ సాయంత్రం 6 గంటలకు లియాకత్ ఆలీ ఇంట జరగబోతున్నది. నెహ్రూతో, భోపాల్ నవాబుతో తాను జరిపిన సంభాషణలను జిన్నా సభ్యులకు నివేదిస్తారు.

టైఫోకు విమానప్రమాదంలో ఒళ్లుకాలి నేతాజీ మరణించెనని మలయాపత్రికప్రకటన

మద్రాసు, అక్టోబరు 8: "యుకాన్ మియే" అనే ఒక దైనిక మలయా పత్రిక ప్రచురించిన వ్యాసమును ఆధారంగా చేసుకొని, "సిలన్ ఆబ్జర్వర్" నేతాజీ మరణవృత్తాంతం గురించి ఆదివారం నాడీవార్త ప్రకటించింది:—



ఒక సంవత్సరం కిందట టైఫోకులో నేతాజీ విమానం కూలిపోయి భగ్నమైపోయినప్పుడు, ఆచెత్త చెదారంవద్ద 5 గాలన్ల ఉబ్బా నిండాపట్టే నగలు బంగారము దొరికినవని "యుకాన్ మియే"లో ప్రచురించబడిన వ్యాసంవల్ల తెలుస్తున్నది. విమానప్రమాదం జరిగిన వారంరోజులకు, అక్కడ పోరుపడిన చెత్తచెదారం గాలించారనీ, ఆపోగులమధ్య బంగారమే కాకుండా అనేక కంఠహారాలు, బంగారపు టుంగరాలు, అమూల్యమైన రత్నమణిమాణిక్యాలు కూడా దొరికినవనీ, తెలుస్తున్నది. ఈ జవాహిరీఅంతా జపాను సేనకు చెందిన ఒక కాప్టెనుకు అప్పగించడమైనదనీ, తదనంతరం ఈ నగలన్నీ ఎక్కడికి మాయమయి పోయిందీ అంతు చిక్కలేదనీ, కొందరు అంటున్నారు. బోసు అస్థికలతోబాటు ఈజవాహిరీకూడా సింగపూరుకు పంపించారని మరికొందరు అంటున్నారు. టైఫోకు వద్ద విమానప్రమాదం జరిగిన చోటుకు దగ్గరలోనే ఒక ఆనుపత్రి ఉన్నది. ఈ ఆనుపత్రిలో మిలిటరీనర్సుగా పనిచేసిన ఒకానొక వ్యక్తిని సందర్శించి తెలుసుకున్న భోగట్టాను ఆధారంగా చేసుకొని ఈ వ్యాసం రచించబడింది.

విమానం పెట్రోలు పోసుకొని విమానాశ్రయం నుంచి టోకియోకి బయలుదేరిందట. మరుక్షణమే అంత ఎత్తునుంచి ముక్కుకు సూటిగా నేలమీదికి కూలిపోయింది. మధ్యలోనే విమానం నిప్పంటుకొని దాదాపు భస్మభూతమై పోయింది.

విమానంలో జనం ఎక్కువమంది ఉండడం వల్లనే ఈ ప్రమాదం తటస్థించిందని విమానాశ్రయంవద్ద నున్న వారు అన్నారు. సుభాస్‌చంద్రబోసుకు ఒళ్లంతా కాలి బొబ్బలెక్కిపోయింది. అతని మిలిటరీ సహచరుడైన కర్నల్ పరహత్‌కు కూడా తీవ్రంగా గాయాలైనవి. రష్యాలో ఆశ్రయం సంపాదించాలనే ఉద్దేశ్యంతో, బోసు టోకియోమీదుగా ఆ దేశానికి వెళ్లదలచాడని, ఈ వ్యాసంవల్ల తెలుస్తున్నది. అంతకు పూర్వమే ఒక భారతీయ బృందం విమానంలో మంచూరియా మీదుగా రష్యాకు బయలుదేరివెళ్లింది. బోసుపార్టీ ప్రయాణమై వెళ్లిన తరువాత మూడో బృందం ఇంకొకటి బయలుదేరవలసియున్నది; కాని వీరికి తప్పించుకు పోవడానికి వ్యవధి లేకపోయింది.

రష్యావెళ్లి సంధి రాయబారాలు జరుపుతానని బోసు పసిఫిక్ యుద్ధం జరుగుతుండగా దక్షిణ ఆసియాలోని, జపాను సైనికాధికారులకు లోగడ ఒకసారి విజ్ఞప్తిచేశాడు. కాని వారు బోసు విజ్ఞప్తిని తీవ్రంగా నిరాకరించడమే కాకుండా 24 గం, అతనిమీద కాపలా పెట్టారు.

జపానీయ వైద్యదళంలో పనిచేస్తున్న సచిందోషిమోనో అనే ఒకతడు బోసును హాస్పిట్లలో సందర్శించాడు. తాను ఫార్మోసాలో ఉన్న ఉన్నత జపానీయ సైనికాధికారులందరికీ బోసుకు జరిగిన ప్రమాదం విషయమై అర్జెంటుగా టెలిఫోను ద్వారా తెలియజేశాననీ, కాని ఎవ్వరూ ఆనుపత్రి వచ్చి బోసును పరామర్శ చేసిన పాపాన పోలేదని, వారి నిర్దాక్షిణ్యాన్ని

(4-వ పేజీ చూడుడు)

మాసిడోనియాలో స్వతంత్ర కమ్యూనిస్టు రాజ్యస్థాపన యత్నం

ఆయుధాలకొరకు బ్రిటన్‌కు గ్రీస్‌ప్రభుత్వ విజ్ఞప్తి

లండను, అక్టోబరు 8: గ్రీసు ఉత్తర ప్రాంతాలలో ప్రజ్వరిల్లిన దారిదోపిడి, పౌరులపైసాయుధదాడులుమున్నగువాటిని అరికట్టుటకుగాను ఆ ప్రాంత పౌరులకు ఆయుధాలను సప్లయిచేయ నిశ్చయించి, అట్టి ఆయుధాల నివ్వవలసిందిగా గ్రీక్ ప్రభుత్వము బ్రిటిషు ప్రభుత్వమును కోరినట్లు బ్రిటిషు విదేశాంగ కార్యాలయానికి చెందిన ఉద్యోగి ఒకడు ప్రకటించాడు. బ్రిటిషు ప్రభుత్వంవా రీవిషయమును ఆలోచిస్తు ఉన్నట్లుగా కూడా ఇతను తెలియచేసినాడు. మాసిడోనియా, థెస్సలీ ప్రాంతాల పరిస్థితులు మరీ విషమించినవా, గ్రీసుపైన్యానికి అలవిగాకుండా పోయినవా అని అడగ్గా ఇతడేమీ చెప్పలేదు.

కమ్యూనిస్టు వ్యతిరేక పౌరులకు ఆయుధాలను సప్లయి చేయడం కేవలం ఆత్మరక్షణకు సంబంధించిందే అని ఉద్యోగి తెలియజేశాడు.

అడవీ ప్రాంతాల సంఘర్షణలు చిన్న అంతర్యుద్ధంగా పరిణమించినట్లు రెండు వారాల క్రితం బ్రిటిషు విదేశాంగ కార్యాలయంవారు ప్రకటించారు. ఆల్బేనియా, యుగస్లావియా, బల్గేరియాల నుండి గ్రీసు కమ్యూనిస్టులకు ఆయుధాలు సప్లయి అవుతూ ఉన్నట్లు కూడా ఆ ప్రకటనలో తెలుపబడెను.

పశ్చిమ, మధ్య మాసిడోనియాలో కమ్యూనిస్టులు స్వతంత్రరాజ్యమును స్థాపించుటకు ప్రయత్నిస్తున్నారని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి చెందిన వ్యక్తి ఒకడు పెల్లడించాడు.

గ్రీసు ప్రభుత్వం సహాయం కోరేవరకూ బ్రిటను గ్రీసు వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోదని బ్రిటిషు విదేశాంగ కార్యాలయ ప్రకటన తెలుపుతూ ఉంది.

"యుద్ధ విజయానికైనట్లే శాంతికీ మన ఐక్యత పునాదికావాలి"

పారిస్‌సభలో బ్రిటిష్ విదేశాంగమంత్రి హెచ్చరిక

పారిస్, అక్టోబరు 8: రష్యా విదేశాంగ మంత్రి మాలటోవ్ అధ్యక్షతన నేడు జరిగిన పారిస్ సమావేశంలో, మి.రా. సాధారణ సంఘ అధ్యక్షుడైన హెన్రీస్పాక్ ఉపన్యసిస్తూ, సంధిపత్రాలు వ్రాసేటప్పుడు, యుద్ధంలో గ్రీసు ఎథ్రోపియాలు చాలా దబ్బతిన్నవనేసంగతి విస్మరించ కూడదన్నారు. జర్మనీ దురాక్రమణ ప్రయత్నాన్ని ఇటలీ తీవ్రంగా ప్రతిఘటించింది; దీన్నికూడా లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది. వలస రాజ్యాలను వదులుకోడమే కాకుండా 56,250,000 పౌండ్లను యుద్ధ నష్ట పరిహారంగా చెల్లించమని ఇటలీని అడుగుతున్నారు. ఇటలీకి విధించిన సంధిషరతులు చాలా కఠినమైనవని నా అభిప్రాయము."



బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ ఉపన్యసిస్తూ, "యుద్ధంలో మన ఐక్యతయే విజయానికి పునాదిఅయింది; శాంతికి

(4-వ పేజీ చూడుడు)

9 - 10 - 1946 తేదినుండి
జీవన్
చిత్రము
సరస్వతీ పిక్చర్ ప్యాలెస్,
బెజవాడ.
డిస్ట్రిబ్యూటర్లు:
కపూర్‌చంద్ అండ్ కో,
బెంగుళూరు సిటీ.

ఒంగోలు రైలు ప్రమాదము
మనవి

ఒంగోలువద్ద ప్రమాదమునకు గురియైన కలకత్తా మెయిలులో 1-వ తరగతి పెట్టెయందు ప్రయాణము చేయుచున్న ఆంధ్రు లొకరు, "ఉంగుటూరు" పిల్లవా డొకడు గాయపడినట్లు తాను చూచితి నని పవర్‌పేట రైల్వే స్టేషన్ బుకింగు క్లార్కుతో చెప్పియున్నారు. ఆ రైలులో ప్రయాణము చేస్తూండిన ఒక "ఉంగుటూరు" పిల్లవాని జాడ తెలియలేదు. అతని పేరు తల్లాప్రగడ శివసుబ్బారావు. భీమవరం కాలేజిలో యింటర్మీడియేట్ సీనియర్ చదువుకున్నాడు. మదరాసు, యెగ్మూరులోని మదరాసు రికార్డ్సు ఆఫీసులో గుమాస్తాగా పనిచేయుచున్న సర్వారాయుడు సోదరుడు. "ఉంగుటూరు" పిల్లవా డొకడు గాయపడినట్లుగా చెప్పిన పై ఆంధ్ర మహాశయుడు తమ అడ్రసును పూర్తిగా తెలియజేయగలందులకు ప్రార్థించుచున్నాను. వారినుండి "గాయపడిన పిల్లవానిని" గురించి యింకను వివరములు తెలియగల వని ఆశ. అదే పెట్టెలో ప్రయాణముచేయుచున్న మరియొక ప్రయాణీకుడు గాని, ఇతరు లెవరైన గాని ఈ పిల్లవానిని గురించి యెట్టి సమాచారమైనను నాకు గాని, పై తెలిపిన మదరాసులోని సర్వారాయుడు గారికి గాని తెలియపరిచిన యెడల ఎంతయు కృతజ్ఞులమై యుందుము.

(సం) మంత్రిప్రగడ సుబ్బారావు,
కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, ఏలూరు.

అమ్మకము

మానవ్ద చెరుకుగానుగలు, మిషను గానుగులు, నమురు రాట్నములు, పప్పు రాట్నములు, మెల్లర్లు, సైరుబార్లు, (Expeller) ఎక్స్ పెల్లరు పార్టులు, 22", 24", 25" సైజు ఫిల్టర్ ప్రెస్సులు, తయారుగా నున్నవి. వాటరు జాకెట్లు, పిస్టన్లు వగయిరాలు ఆర్డరుయిచ్చిన తయారు చేసి సకాలములో యివ్వగలము. (2)

ది నేషనల్ యింజనీరింగ్ వర్క్స్,
చోడే అప్పారావు, కాకినాడ.

పల్లంభూముల విక్రయ నోటీసు

గోదావరి డెల్టా అనులాపురము తాలూకా సూరపానియానాం గ్రామానికు చెం, అమలాపురం కాల్వ, సూరపానియానాం పంటకాల్వ నీటివల్ల ప్రతి సాలునా రెండుపంటలు పండగల యి 148–77 ట్లు ఒక ప్లాటున్నయి 32–86 ట్లు, మరొక ప్లాటున్నూ సరాసరి యి 181–68 ట్లు తెల్లవారి ఫలించే సారవంతమైన పల్లంభూములు మొత్తంగా గాని, వేర్వేరుగా గాని అమ్మబడును. మొదటి ప్లాటులో ముదరగా అరుమళ్లు పోసుకొనుటకు రెండుచెర్వులు గలవు. పంటకాల్వలో నుంచి నాలుగు నీటిబోదెలు గలవు. భూములకు చుట్టుగట్లు, లోగట్లు బలమైనవి వేయబడి కొబ్బరిమొక్కలు పెంచబడుచున్నవి. వలయువారు యీ దిగువ అడ్రస్సున పూర్తి వివరములు బడయగలరు.

రామిసేడి శేషాద్రి,
పిన్నంగట్టువీధి, రాజమండ్రి.

ఇప్పుడే ప్రచురణమైనవి

ప్రజాపరిషత్తు- రు అ. పై
శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు 1-8-0
మానవులహక్కులు-
శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు 1-0-0
నిర్మాణకార్యక్రమం - మహాత్మునియొక్కయు, రాజేంద్ర బాబుయొక్కయు నిర్వచనము లతో సహా. 0-12-0
పోస్టేజి ప్రత్యేకం.
హిగ్గిన్‌బాతమ్స్ అన్నిపుస్తకములూ దొరకును
వివరములకు:
జాతీయజ్ఞానమందిరం,
త్యాగరాయనగరం, మద్రాసు.

జె. డబ్ల్యు. డిపాన్
గ్రైప్ టానిక్
పిల్లలకు పెద్దలకుకూడా వేసవినే గాక ఏకాలమందైనను గుణము జేయును. చెలరు 1/8/- లకు మించకుండా గుణమునకు పూచీయిచ్చి వర్తకులకు లమ్మెదరు. వివరములన్నియు మందుతో గలవు.
ఏజెంట్సు:
వి. యస్. నారాయణ సన్సు,
కాకినాడ.

LEPROSY & LEUCODERMA.
Acute or chronic - partial or all over the body treated successfully by our safe, sure, world-wide reputed and tested Herbal home-treatment in four weeks. Particulars on request
KAMALA WORKS (A. P.),
Panchpota, BENGAL.

అత్యంతముగా అలసిపోతున్నవంటే నరములపటుత్వంతగ్గి పోతున్నదనిన్ని అందువల్ల నీ శరీరదార్ఢ్యం భగ్నం కాబోవుచున్నదనిన్నీ అర్థం. ప్రకృతి దేవత ప్రసాదించిన అత్యుత్తమ చికిత్సౌషధమున్ను, బలవర్ధకమున్ను, శాస్త్ర ప్రకారం తయారు చేయబడినదిన్నీ అయిన ఓంపోనను సేవించి ఆ అపాయమునుంచి తప్పించుకొనుడు. అది మీ శరీరపు ప్రతినాళంలోకి, నరంలోకి, కండలోకి క్రొత్త జీవనమును, విస్తారం శక్తిని ప్రసాదిస్తుంది. అందువల్ల నీ బలము, సామర్థ్యము పదిరెట్లు హెచ్చవును.
ఆంగ్లైరీలు: తపాల్ పెట్టె నెం. 250, మద్రాస్. ప్రధాన కెమిస్టులు, డ్రగ్గిస్టులందరివద్దను లభించును.

ఓంపోనా
టానిక్కు
నరముల బలసమృద్ధము జేయును

గంటల పంచాంగం

వ్యయ సం॥ అశ్వయుజ శు॥ పూర్ణిమ
క్రోధి సం॥ అక్టో 10 గురువారం
శు॥ పూర్ణిమ రా 2-10 ఉ॥ భా॥ ప 2-10 వర్జ్యం రా 1-17 ల 2-46 కు.
బ॥ ప్రథమ అక్టో 11 శుక్రవారం
శు॥ ప్రథమ రా 11 31 కే ప 12.24.

ఆంధ్రపత్రిక

వ్యయనం॥ అశ్వయుజ శు॥ పూర్ణిమ
గురువారము

ధాన్యం తరుగు

భారతదేశంలో సర్వంగా సర్వసాధారణంగా పండే ఆహారధాన్యములపంట సాలీనా 6 కోట్ల టన్నులు అని అంచనా వేయబడినది. కాని ఈ 6 కోట్ల టన్నుల పంట దేశంలో ఉన్న 40 కోట్ల ప్రజల భుక్తికి చాలదు. అందువల్ల బాగా పండిన సంవత్సరాలలో కూడా సాలీనా 15 లక్షల టన్నుల ఆహారధాన్యమును యితర దేశాల నుండి భారతదేశం దిగుమతి చేసికొనుచున్నది. ఈ 15 లక్షల టన్నులలో రమారమి 8 లక్షల టన్నుల బియ్యమును బర్మా మున్న గు ప్రాంతాలు ఇదివరలో సప్లయి చేయుచుండెను. ఈ లెక్కలవల్ల ఒక్క ముఖ్యవిషయం స్పష్టమగుచున్నది. భారతదేశానికి కొరతగా నున్న 15 లక్షల టన్నుల ఆహారధాన్యంలో విశేష భాగం బియ్యమే యని చెప్పవచ్చు. మన దేశంలో గోధుమలను ప్రధానమైన ఆహారధాన్యంగా ఉపయోగపరచే రాష్ట్రాల ప్రజల కందరకును కావలసినన్ని గోధుమలు మన దేశములో ఉత్పత్తి యగుచున్నవి. కాని వరి బియ్యమునే ప్రధాన భోజనధాన్యముగా ఉపయోగించే రాష్ట్రములలోని ప్రజలకు చాలినంత వరిపంట మాత్రము దేశములో లేదు. మీదుమిక్కిలి, ప్రపంచం మొత్తం మీద లెక్కచూచినప్పటికి గోధుమల సప్లయి ఎక్కువగాను, బియ్యంసప్లయి తక్కువగాను కన్పించుచున్నది. అందువల్ల బియ్యమునే ఆహారధాన్యంగా ఉపయోగించుట కలవాటు పడిన మద్రాసు రాష్ట్రమువంటి దక్షిణ హిందూస్థాన ప్రాంత ప్రజలనే ఎక్కువగా యిప్పుడు దేశములో ఏర్పడిన ఆహారధాన్యలోపము బాధించుచున్నది.

అయితే, యీ సంవత్సరము భారతదేశమందు అనేక ప్రాంతాలలో పంటలు చెడిపోయినందున దేశము మొత్తముమీద పండిన పంట చాలక, ఆహారధాన్యముల కొరత 40 లక్షల టన్నులవరకు ఏర్పడినది. ఇతర దేశాలవారిని 40 లక్షల టన్నుల ధాన్యం సప్లయి చేయవలసినదనికోరగా ఇంతవరకు మనకు 12½ లక్షలటన్నులు మాత్రమే సప్లయి చేయబడెనని ఇండియాప్రభుత్వ ఆహార శాఖా సహాయ కార్యదర్శియైన బి. ఆర్ సేనుగారు నిన్న పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు వెల్లడించిరి. అందువల్ల రాబోవు రెండు మాసాలలోను ఆహారపరిస్థితి చాలా ఆందోళనకరముగా నుండగలదని చెప్పిరి.

దేశంలో పంట తక్కువగా నుండుటయే గాక, ధాన్యమును నిల్వచేయుటలో సక్రమమైన పద్ధతులను అవలంబించక పోవుట వల్లకూడా పండించిన 6 కోట్ల టన్నుల పంటలో 20 లక్షల టన్నులు లేదా 30 లక్షల టన్నులు వ్యర్థముగా నాశనమై పోవుచున్నవనియు అట్టిధాన్యనష్టమును నివారించవలెననియు కొందరు ఊహాగానము చేయుచున్నారని బి. ఆర్ సేన్‌గారు సూచించిరి. అమెరికా మొదలైన దేశాలలోవలె యీ దేశములో టోకు వర్తకులు భారీ ప్రమాణంగా ధాన్యంకొని నిల్వ చేయరనియు, పంటదారులే చిరకాలానుగతమైన దివ్యమైన పద్ధతుల ననుసరించి ధాన్యమును నిల్వ చేయుచున్నారనియు, ధాన్య నిక్షేప విధానలోపముచే కలిగెడి ధాన్యనష్టము విశేషించి ఏమియు లేదనియు బి. ఆర్. సేనుగారు సమాధానమొసంగిరి. ప్రస్తుతము ఆహారధాన్యము నంతను ప్రభుత్వము వారే స్థిరమైన ధరలకుకొని ప్రజలకు అమ్ముచున్నారు అందువల్ల ధాన్యము యొక్క నాణ్యము చెడిపోకుండా కాపాడుటకై భూస్వామి శ్రద్ధవహించుట లేదని మాత్రము బి. ఆర్ సేనుగారు వాదించిరి. ఆయా రాష్ట్రప్రభుత్వముల కిది క్లిష్టమైన సమస్య కాదు. చక్కని ధాన్యపు గిడ్డంగులను ప్రభుత్వమువారే సహకార సంఘములద్వారా నిర్మింపజేసి ధాన్యనేకరణనిల్వసదుపాయములను త్వరలోనే చేయవచ్చును.

బియ్యమునే ముఖ్యాహారధాన్యముగా ఉపయోగించెడి మద్రాసు రాష్ట్రమును ప్రస్తుత క్లిష్టావస్థ ఎక్కువగా బాధించవచ్చును. ముందున్న రెండు మూడు మాసములు చాలా గడ్డురోజులనుట నిశ్చయము. రెండు మూడు మాసములైన పిమ్మట కొత్తపంట మహాసూళ్లు కాగలవు. దైవానుగ్రహమున ఈకొత్త పంట సవ్యముగా సమృద్ధిగా మహాసూలు కావచ్చును. అలాగైనప్పటికీ, మొత్తం వరిధాన్యపు కొరత యీ రాష్ట్రమునకు యథావిధిగానే యుండగలదు.

కనుక అధికాహారోత్పత్తి మార్గములే ధాన్యలోప నివారణోపాయములు - మూడు మాసములలో పంటకు రాగల స్వల్పకాల వరిపంటనే వీలైన ప్రాంతములన్నింటిలోను ముఖ్యముగా జిల్లా జిల్లాలన్నింటియందును పండించుటకు, ప్రభుత్వాధికార రీత్యా చేయదగిన కట్టుదిట్టముల నన్నింటిని చేయవలెను.

ఈ విషయమై మద్రాసు ప్రభుత్వ మెక్కువ శ్రద్ధ వహించి పని యెడల రానున్న సంవత్సరమందు ఇంతకంటె ఎక్కువ దుర్భిక్ష మేర్పడవచ్చును.

రాబోవు భారత సైన్సు కాంగ్రెసు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: రాబోవు భారతసైన్సు కాంగ్రెసును పాట్నాలో గాక ఢిల్లీలో పండిత నెహ్రూ అధ్యక్షతను జనవరిలో జరుపరాదని నిర్ణయము జరిగెనని తెలియుచున్నది. సభ ఖర్చులకై ఇండియా ప్రభుత్వమువారు 75 వేల రూపాయలు మంజూరుచేసిరనీ తెలియుచున్నది.

సాధ్యమైనంతమంది సుప్రసిద్ధ విదేశీయ శాస్త్రజ్ఞులను సభకు ఆహ్వానింపవలసినదని, శాస్త్రసంబంధమైన పాలా విషయములు సభలో చర్చకు వచ్చునటు చూడవలసినదని ఇండియా ప్రభుత్వమువారు సభా నిర్వాహకులకు లేఖనంపినట్లుగూడ తెలియుచున్నది. ఈ శాస్త్రజ్ఞులచే విద్యాసంస్థలలో ఉపన్యాసము లిప్పించుటకుగూడ యేర్పాట్లు చేయవలసినదని ప్రభుత్వమువారు సూచించిరి. యు ప్రె.

ఈవారం

- ప్రపంచంలోని నేటి మూడు దృక్పథాలు
- బైర్నెస్-వాలేసులు
- కీలకం బ్రిటన్ చేతుల్లోనే ఉంది
- రష్యాకు ప్రతికూలంగా కనబడటానికి బ్రిటన్ ప్రయత్నం
- బ్రిటన్ చెయ్యలేనిపని ఇండియా చేయవచ్చును

ఫెన్నర్ బ్రాక్వే

ప్రపంచ పరిస్థితులను విడిగాచూస్తే చాలా అయోమయం ఉన్నవి గాని, ఈ పరిస్థితులన్నీకూడా, ఆశయాలనూ, భావాలనూ, స్పష్టంచేసే త్రోవనేనడుస్తున్నాయి. వాలెస్ వుపన్యాసం మీద అమెరికా బ్రిటనులలో కలిగిన సంచలనాల ఫలితంగా ప్రతివారూ పాశ్చాత్య మిత్రరాజ్యాలకూ, రష్యాకూ, ఉన్న తేగవులోని యథార్థాలను ఎదుర్కోవలసి వస్తుంది.

నేడు ప్రపంచంలో, మూడు రకాలైన భావాదర్శాలు, అగ్రస్థానానికై పాకులాడుతున్నాయి. మొదటిదానికి, అమెరికా, యూరప్‌లోని కాథలిక్ శక్తులూ, ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. వీరు రాజకీయంగా ప్రజాస్వామ్యం కోరుతారు. కాని, ఆర్థిక విధానంలో ఏమాత్రమూ మార్పు ఒప్పుకోరు.

రెండవ తత్వంవారికి, సోవియట్ రష్యా, వివిధ దేశాలతో దాని అంగాలుగా ఉన్న కమ్యూనిస్టు పక్షాలూ, ప్రాతినిధ్యం వహిస్తాయి. వీరు ప్రజాస్వామ్య రహితమై, సామ్యవాద మూలకమైన ఆర్థిక ప్రతిపత్తి నొప్పుకొంటారు.

ఇకపోతే మూడవ తరగతికి, కార్మిక ప్రభుత్వాధీనంలో ఉన్న బ్రిటనూ, పశ్చిమ యోరోపీయ సోషలిస్టు డెమొక్రాటిక్ పక్షాలూ, ప్రాతినిధ్యం వహించాల్సి ఉన్నవి. ఈ మూడవ తత్వంవారూ, సామ్యవాదపద్ధతిని ఆర్థికపరిస్థితిని ప్రజాస్వామ్యంతో సమ్మేళనంచేయగోరుతాయి.

బ్రిటనులోనూ పశ్చిమయోరోపాలో చాలా మటుకునూ ఈ చివరిదృష్టే ప్రబలంగా ఉంది. కాని రష్యన్ అమెరికన్ విధానాలకు నిర్మాణ పద్ధతి నుండే ప్రతి విధానమేదీకూడా బ్రిటనుకు ధీటుగా స్పష్టంగా చెప్పటానికి లేకుండాఉంది.

బైర్నెస్, వాలేసులు

అమెరికాలోనే ద్వివిధాభిప్రాయాలున్నాయి. బైర్నెస్ వాలెస్, యిద్దరూ కూడా, క్యాపిటలిస్టు విధానాన్ని ప్రబలంగా, ప్రచారంచేసేవాళ్ళే. కాని సోవియట్‌రష్యాపట్ల అమెరికా అవలంబించవలసిన విదేశాంగ నీతివిషయం వచ్చేటప్పటికి ఎవరికి వారు వేరుకాతారు.

1934 నుంచీ 38 దాకా హిట్లరును అనుసరించినట్టుగా రష్యన్ విస్తరణను అరికట్టకుండా ఒప్పుకోవటం, ఎంతమాత్రమూ బైర్నెస్ ఒప్పుకోడు. వాలెస్, అల్లాకాదు. అమెరికా తక్కిన అమెరికాఖండ యావన్మ్యభాగంలోనూ, పసిఫిక్ సముద్రంలోనూ, తన అధికారం పెంచుకొంటూన్నంతకాలమూ, ప్రపంచంలో రష్యా యొక్క నూతన ప్రాబల్యాన్ని, పలుకుబడికలచోట్ల అధికారం వినియోగించుకొనే హక్కును ఒప్పుకోవాలంటాడు.

ఇంతవరకూ బ్రిటిషు నీతి, బైర్నెస్‌కే అనుకూలంగా ఉంది. బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ మాటలను ప్రతిధ్వనించేందుకు మాత్రమే బైర్నెస్ ఉపకరిస్తున్నాడని వాలెస్ వాదిస్తాడు. కాని నేటి ప్రపంచ బలాధికతలో బ్రిటను మూడవస్థానం మాత్రమే ఆక్రమించుకొంటుంది. పైగా, బెవిన్, మాలటావ్‌తో ఎంత, హోరాహోరీ దెబ్బలాడినాకూడా, ప్రబల, శాశ్వతశత్రుత్వం, రష్యా అమెరికాలమధ్యే ఉందనే విషయము చారిత్రక దృష్ట్యా నిజమని నా ఊహ. ఎప్పుడు సత్వర ప్రపంచ యుద్ధములో దిగబడకుండా ఉండాలంటే బైర్నెస్ పద్ధతి కన్నా, వాలెస్ పద్ధతే ఎక్కువ అవలంబింపయుపుకుంది. కాని తగాదాకు మూలకారణం మాత్రం అట్లే నిలచే ఉంటుంది. ఒకే ప్రపంచంలో ఒక పెద్ద క్యాపిటలిస్టు శక్తి ఒక పెద్ద సోషలిస్టు శక్తి కూడా ఒకేసారి నిలిచే సమస్య పరిష్కరింపబడితేనే తప్ప, వాలెస్ విధానంవల్ల తృతీయ ప్రపంచయుద్ధాన్ని కొంతకాలం వాయిదా వెయ్యడం మాత్రమే జరుగుతుంది. ప్రపంచం ఇంతకన్నాకూడా రష్యా, అమెరికా వర్గాలుగా విభజించబడిపోతుంది.

కీలకం బ్రిటనుచేతులలోనే ఉంది

బ్రిటను, వినియోగించదలచుకొంటే ఈసమస్యను పరిష్కరించేందుకు కీలకము. బ్రిటను చేతులలోనే ఉందనినానమ్మకము. తాత్కాలికంగా లేబరుప్రభుత్వము, రష్యను రాజ్యాంగానికి మూలబీజమైన ఆర్థికసామ్యవాదాన్నే ఒప్పుకొంటూంది. కాని అమెరికా వాదించే, పద్ధతిలో రాజకీయంగా స్వేచ్ఛకావాలంటుంది. ఈ మూడవ తత్వానికీ, తాను అండగానిలుస్తానన్నవిషయం, బ్రిటన్ ప్రపంచానికిచాటవలసిన అవసరం ఉన్నది. నిస్సందేహంగా, ఈ పంథానే బ్రిటన్ అనుసరించినట్లయితే, క్యాపిటలిజమ్‌ను ప్రపంచంలో నిర్మూలంచేసేందుకు రష్యాకు సాయంచేస్తూనే, ప్రజాస్వామ్య సిద్ధాంతాలు, వ్యక్తిస్వాతంత్ర్యమూ కావాలని పట్టుపట్టనేవచ్చు.

ప్రస్తుతము బ్రిటను తన ఈ ఆర్థిక సామ్య ఆశయాన్ని మరిచిపోయి, రాజకీయ స్వాతంత్ర్యమన్న మాటకే ఊతమిస్తూంది. ఉదాహరణకు, పారిస్ శాంతి సమావేశం బాల్కన్ రాజ్యాల ఆంతరంగిక ఆర్థికవిషయాలలో, విదేశరాజ్యాల ఆర్థిక హక్కులవిషయం చర్చిస్తూంది. అమెరికా, ధనికవర్గాలు యథేచ్ఛగా పోటీ వ్యాపారాలు నడిపేందుకు హక్కుండాలనీ, రష్యాకోరినట్లు విదేశ వ్యాపారమూ ప్రముఖ పరిశ్రమలూ ప్రభుత్వాధికారంలో ఉండటానికి వీలులేదని, పోరాడింది.

రష్యాకు ప్రతికూలంగా కనబడటానికి బ్రిటన్ ప్రయత్నం

ఈ సమస్యపై ఏ సోషలిస్టు ప్రభుత్వం దృష్టివిధానా ఎల్లాఉంటుందన్న అనుమానమే అక్కరలేదు. ప్రతి సోషలిస్టు రాజ్యమూ కూడా, దేశంయొక్క ఆర్థికవిధానమంతా కూడా ప్రభుత్వంయొక్క అధికారంలోనే ఉండాలని, రష్యా, బాల్కను రాజ్యాల కోర్కెను ఒప్పుకొనితీరాల్సిందే కాని, పారిస్‌లో, బ్రిటిషు కార్మిక ప్రభుత్వ ప్రతినిధి మాత్రం, అమెరికా ప్రతిపాదనే బలపరిచి, బల్గేరియాలో భీమా వ్యాపారం ప్రభుత్వ పరంకాకుండా ఉండేందుకూ, బ్రిటిషు ఇన్సూరెన్సు కంపెనీల హక్కులు దెబ్బతినకుండా ఉండేటందుకూ, అక్కడి విదేశీయసహకారుల ప్రతినిధిని కూడా కలుసుకొన్నాడు!

ప్రస్తుతం బ్రిటన్ అవలంబిస్తున్న రాజనీతి, ముఖ్యంగా రష్యాకు ప్రతికూలంగా ఉన్నట్టు కనబడటానికీ, సోషలిస్టుమార్పు రాకుండా పూర్వ రాజ్యాంగాలను కాపాడటానికి పని చేస్తూంది. గ్రీస్‌లో ఈ విషయం స్పష్టంగా కనబడుతూంది. ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని బహిర్గతంగా యూరప్‌లో ప్రతిష్ఠించటానికి వెనుకాడి, బ్రిటిషు పలుకుబడిఅంతా, కమ్యూనిస్టు వ్యతిరేకులకు, మోనార్కిస్టులకు వెనుక నిలచింది. ఈ తొక్కులాటలో, ప్రజాస్వామ్య సామ్యవాద, ఉద్యమము గ్రీసులో రూపుమాసిపోయింది.

బ్రిటనుగనుక, ఆర్థిక సామ్య, రాజకీయ స్వాతంత్ర్య సూత్రాలకు తన జీవనం నిలిచిఉన్నదని స్పష్టంగా నిర్దిష్టంగా, నెప్పేటట్లయితే, యూరప్‌లోని ప్రజానీకమూ, ఇండియా ఇతర ఖండాలలోని కోట్లకొలది జనమంతూ కూడా బ్రిటన్ పక్షాన నిలుస్తారని నేను పూర్తిగనిశ్చయిస్తున్నాను. సోషలిస్టు విదేశాంగ నీతితో, బ్రిటిష్, ఇంపీరియలిజము సత్వరం నశిస్తుంది. అంతటితో రష్యా బ్రిటను తన సాంప్రదాయ పునరంకుశపు నీతినే అవలంబిస్తూందని రష్యా ఆక్షేపించటానికి వీలుండదు.

బ్రిటను చేయలేనిపని ఇండియా చేయవచ్చును

ఇల్లా బ్రిటను, తన పద్ధతినే సమూలంగా మార్చుకొనేటట్టయితే రష్యాతో, లేకపోగా ఒక మైత్రికి రాగలుపడుతుందనటానికి సందేహంలేదు. యూరప్, రష్యా, ఇండియా, ఆస్ట్రేలియా, ఇతర ఖండాలలోని కోట్లకొలది ప్రజలూకూడా, మైత్రితో ఓలలాడే ఒక ప్రపంచాన్ని కలిగినవారమవుతాము. అమెరికా సమస్య మిగలపడ్డాను. కాని రాజకీయంగా ప్రజాస్వామ్యాన్ని ప్రతిపాదించటంతో, అవాంతరాలు కల్గించటానికి, అమెరికాకు ఆస్కారము తగ్గిపోతుంది. దీనికితోడు, నేటి మార్గాలు, నూనె, తిండిపదార్థాలకు అంతర్జాతీయమైన కంట్రోలును బ్రిటను మొదలు పెట్టించగలిగితే, అంతర్జాతీయ సంఘానికి బాటలు తీసి, యుద్ధభయనిరస్తులమైన వారమవుతాము.

యునైటెడ్ నేషన్స్ అసెంబ్లీకి ఇండియా ప్రతినిధిగా శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ వెళ్తుందని నేను విన్నాను. ఇది ఈ మధ్య, నేను విన్నవాటల్లో కల్లా చాలా సంతోషవార్త. భారతీయుల పక్షాన్న ఆమె ఈ మధ్య అమెరికాలో చాలా నిర్భయంగాను, గంభీరంగానూ ఉపన్యసించింది. జవహర్‌లాల్ ఈ మధ్య వెళ్లడి చేసినట్లు ఇండియా కూడా నూతన సాంఘిక పద్ధతులపై స్వతంత్ర స్థితిలో, అంతర్జాతీయ సహకారాన్ని పేక్షించటం కూడా, చాలా అవృష్టమే. బ్రిటను చేయవలసి ఉండి కూడా చెయ్యకుండామానివేసిన ఈ పనిని ఇండియా చేస్తుందని నేను ఆశిస్తున్నాను.

ఒరిస్సా బియ్యం ప్రకాశంగారితంతి

ఒరిస్సా ప్రభుత్వంవారు పంపగల్గిన బియ్యం అన్ని మదరాసుకి పంపేటట్లు అనుమతింపవలసిందిగా బాబు రాజేంద్ర ప్రసాదుగార్ని కోరుచు ప్రధాని ప్రకాశంగారు తంతివార్త పంపిరి. ఒరిస్సాలో 11,200 టన్ను మిగిలియుండగా అందు 1200 టన్ను మాత్రం మదరాసుకి కేంద్ర ప్రభుత్వంవారు అనుమతించిరి.

సహకార విక్రయం

లాభం మాట అలాఉంచినప్పటికీ, రైతుకు నష్టంరాని పద్ధతిలో వ్యవసాయ పలసాయాలను—ముఖ్యంగా వరి, వేరుశనగపంటలను—సహకార విక్రయసంఘాలద్వారా అమ్మించడానికి మద్రాసురాష్ట్రం యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘంవారు పంచవర్ష ప్రణాళికను తయారుచేశారు. ఒకకోటి, 8 లక్షల రూపాయలను దీనికింద వ్యయపరచదలచారు కూడా. రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రణాళికను పరిశీలించి ఆదరణలో పెట్టవలసివున్నది. కో-ఆపరేటివ్ మార్కెటింగు ఫెడరేషన్ల ప్రతినిధులు, కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీల ప్రతినిధులు మొన్న సహకారసంఘాల రిజిస్ట్రారు కార్యాలయంలో సమావేశమై ఈ ప్రణాళికవల్ల రైతులకు చేకూరే ప్రయోజనాలను గురించీ, దీని యుక్తాయుక్తతలనుగురించీ చర్చించి, కొన్ని తీర్మానాలు సైతం చేశారు.

కపటవ్యాపారస్థులు, దళారుల ఏకమై రైతుకు వ్యవసాయ పలసాయంమీద రావలసిన లాభం రాకుండా చేస్తున్నారనీ, తగినంతగా గిడ్డంగి సౌకర్యం లేకపోవడమే ప్రస్తుత సహకార విక్రయవిధానంలోని పెద్దలోపమనీ సహకార సంఘాల రిజిస్ట్రారు సత్యనాథన్‌గారు ప్రతినిధులను ఆహ్వానిస్తూ తెలియజేశారు. ఎరువులను, వ్యవసాయపు పనిముట్లను రైతుకు అందజేసే బాధ్యతను వ్యవసాయశాఖే అప్పగించిన కారణంచేత మార్కెటింగ్ సొసైటీలు దాగా దెబ్బతింటున్నవని కూడా వీరి అభిప్రాయం.

కార్మిక శాఖామంత్రి వి. వి. గిరిగారు యీ సభను ప్రారంభిస్తూ, ప్రతినిధులు చర్చించబోతున్న పంచవర్ష ప్రణాళిక చాలా సమగ్రమైనదనీ, వ్యవసాయ పలసాయాల విక్రయానికి ఇంతగొప్ప ప్రణాళిక ఇదివరకెక్కడా ఆచరణలోకి రాలేదనీ స్తుతించారు. సహకార విక్రయసంఘాలు ఏర్పడినంతమాత్రాన, మధ్యలాభాలుమింగే దళార్లు పోకారనుకోవడం పెద్ద భ్రమలనికూడా, గిరిగారు అభిప్రాయపడుతున్నారు. దళార్లస్థానం దళార్లకు వుండనే వున్నదట.

భారతదేశం మొత్తంమీద పంచే 6 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలలోనూ దాదాపు పదిహేడున్నరలక్షల టన్నులధాన్యం నిల్వచేయడానికి సరియైన గిడ్డంగి సౌకర్యం లేనందువల్ల వృథాగా నష్టమైపోతున్నది. కాబట్టి సరియైన గిడ్డంగిసౌకర్యం రాష్ట్రమంతటా వుండి తీరవలసిందే. కాని, ఈ పంచవర్ష ప్రణాళిక ప్రకారం 78 లక్షల రూపాయలు వ్యయపరచి రాష్ట్రం మొత్తంమీద 530 గిడ్డంగులను మాత్రమే నిర్మించదలిచారు. ముఖ్య స్థలాలలోనే కట్టదలిచి నప్పటికి ఇంతపెద్ద రాష్ట్రంలో 530 గిడ్డంగులు ఏమూలకు?

సహకార ఉద్యమం సర్వతోముఖంగా వ్యాపించెందడం అవసరమే. దాన్ని ఎవరూ కాదనలేరు. దేశ ఆర్థికసౌష్ఠవాన్ని కాపాడడంలో ఈ ఉద్యమం విస్తారంగా సహాయపడే మాట వాస్తవం. కాని, ఇంతవరకు ఇది వ్యాపించవలసినంతగా వ్యాపించలేదు. దీనికి ప్రజల నిరాదరణకంటె, ప్రభుత్వ ఉపేక్షే పెద్దకారణమనవలసివస్తున్నది. సహకారోద్యమ ప్రయోజనాలను ప్రజలు అవగాహన చేసుకునేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిది, ఉద్యమాన్ని తగిన పునాదులతో కిందినుంచి మైకి నిర్మించుకుపోవడం సవ్యమైన పద్ధతి; సర్వదా శ్రేయస్కరమైన పద్ధతికూడా బ్లాక్‌మార్కెటు వ్యాపారం విరివిగా సాగుతూ, అన్నవస్త్రాలకే కాటకం ఏర్పడిన ఈ రోజులలో ఈ ఉద్యమానికి ఎంతైనా ప్రాముఖ్యమున్నది. రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని గమనించి ఊరూరా (యు.పి. రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమించినట్లు) బహుళ ప్రయోజన సహకారసంస్థల స్థాపనకు పూనుకోవడం అవసరం. అక్కడ పండే ధాన్యాన్ని, ఇతర పంటలను ఆ సంస్థేకొని, గ్రామీణుల అవసరాలను తీర్చ గలిగివుండాలి. ఆ సంస్థ తరపునే గిడ్డంగిని సైతం ప్రభుత్వ ఆర్థికసహాయముతో నిర్మించవచ్చు. కివిద పునర్నిర్మాణ కార్యక్రమాలను ఆ సహకార సంస్థలద్వారానే గ్రామాలలో జరిపించవచ్చు.

దళార్లకు స్థానంలేకుండా చేయడానికీ, తద్వారా ఉత్పత్తిదారుడిని, రైతును ఉద్ధరించడానికేసహకారోద్యమం అసలుఉద్భవించింది. సహకారసంస్థలు విరివిగా వెలిసినప్పటికీ దళార్లు వుండకపోరనడం సమంజసంగా లేదు; దళార్లను తొలగించలేని సహకారోద్యమం సహకారోద్యమమే కాజాలదు.

వ్యవసాయపు పనిముట్లను, ఎరువులను, శ్రేష్ఠమైన విత్తనాలు మొదలైనవాటిని వ్యవసాయశాఖ ఉద్యోగులద్వారా రైతులకు అందజేయడంకంటే, ఏ గ్రామానికి ఆ గ్రామంలో ఖుద్దున పరిస్థితులను గమనిస్తూ పనిచేసే సహకార సంఘాలద్వారా అందేటట్లు చేయడమే మంచిదని, సహకార విక్రయసంఘ ప్రతినిధులు నిన్నటిసభలో కోటినకోర్కెను ప్రభుత్వం తక్షణమే పాటించడం ఉత్తమం.

శాంతి రభస

ఒకదేశం తన ఆర్థిక నియంతృత్వాన్ని చెలాయించవలెననీ, మరొకదేశం తన జీర్ణ సామ్రాజ్యాధికారాన్ని విశృంఖలంగా కాపాడుకోవలెననీ, మూడవ దేశం తన ఇరుగు పొరుగురాజ్యాలలోనిర్నిబంధమైనఆధిపత్యాన్ని స్థాపించుకోవలెననీ కృషిచేస్తున్నవి. నేడు ఆగ్రరాజ్యాలు అనుసరిస్తున్న తంతు ఈ విధంగానే వున్నది. నాజీ, ఫాసిస్టు రాజ్యాలను పరాభూతం చేసేవరకూ మొన్నటి ప్రపంచ యుద్ధంలో బ్రిటన్, అమెరికా, రష్యాలు ఏకోన్ముఖంగానే పనిచేసినవి. యుద్ధం సమాప్తమై ప్రపంచశాంతి సౌధనిర్మాణ సమస్యను పరిష్కరించవలసి వచ్చేసరికి, వీరిలోవీరికి పొత్తు కుదరడంలేదు. ఒకరు ఏటికీ, మరొకరు కాటికీ ప్రపంచాన్ని లాగుతున్నారు. ఈ అగ్రరాజ్యాలమధ్య విపరీతమైన అభిప్రాయభేదాలు, పరస్పర అభిహాలు ప్రబలినవి. గత సంవత్సరం శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం మొదలు నేటి పారిస్ శాంతిసభవరకూ వీరు కనబడుతూ వచ్చిన వైఖరే ఇందుకు నిదర్శనం.

యుద్ధసమయంలో పీడితప్రజానీకానికి చేసిన వాగ్దానాలనే వీరు ఈనాడు విస్మరిస్తున్నారు. ఈ పరిస్థితులలో అగ్రరాజ్యాల స్వార్థకాంక్షల కారణంగానూ, తీవ్ర అభిప్రాయకారణంగానూ, "పరాహకిరాతకులమధ్య పాముప్రుడబె"అన్నట్లుగా చిన్నరాజ్యాలు అనేకవిధాల ఉక్కిరిబిక్కిరై నలిగిపోతున్నవి. పెద్ద రాజ్యాల రాజకీయ చదరంగం ఆటలో చిన్నరాజ్యాలు కేవలం పాచికలుగా పరిణమించినవి.

మానవకోటిని దాస్యాంధకారంలో కూలద్రోసి, ప్రపంచ మంతటినీ కబళించ దలచిన నాజీ, ఫాసిస్టురాజ్యాలు నేడులేవు. కేవలం రమశక్తి సామర్థ్యాలవల్లా, బల సంపదవల్లా వీటిని ఓడించివేశామనిఅగ్రరాజ్యాలు ఊహించినట్లయితే, అది పొరబాటే అవుతుంది. చిన్న పెద్ద రాజ్యాలనే తారతమ్యం లేకుండా సౌఖ్య, స్వాతంత్ర్యకాములైన ప్రపంచ ప్రజలందరూచేరి శత్రురాజ్యాలను జయించారు. ద్వితీయ ప్రపంచయుద్ధ విజయంలోని ధర్మసూక్ష్మం ఇదే. దీన్నే నేడు అగ్రరాజ్యాధిపతులు తమ అహమహికను ప్రదర్శించడంలో మరచిపోతున్నారు

సోవియెట్ రాజ్యకూటం ఒకటీ, బ్రిటను, అమెరికారాజ్యకూటం మరొకటి ఏర్పడి శాంతిస్థాపన సమస్యను అసంభవం చేస్తున్నవి. పరస్పర విరుద్ధమైన విభిన్నరాజనీతులకు సంఘర్షణ ఏర్పడింది. మళ్లీ ప్రప

లిప్టన్ ఉత్సాహులు : 3

ఇల్లాలు

బడినుండి వాపిల్లలు, పనినుండినాథ్రయింటికివచ్చినప్పుడు, ఎప్పుడూ నేను అనేకకప్పుల లిప్టన్స్ టీయిస్తాను. ఇది వారికి మంచి వినోదానందం యిస్తుందనీ, సాయంసమయాలలో మేమందరమూచేరి ఆనందం అనుభవించటానికి సహాయపడుతుందనీ అనుభవంవల్ల తెలిసింది. నేను ఇప్పటికి అనేక సంవత్సరాలమంచి లిప్టన్స్ హిమాలయన్ బ్లెండే కావాలనే పట్టుదలతో ఉన్నాను. ఈ ఉత్తమమయిన టి అంటే, మాకందరికీ చాలా యిష్టం; అది మంచిరకముది కావటంవల్ల, వాడుకలో పొదుపయినది కావటంవల్ల, దానిని కొనడానికి అయ్యే కొద్ది అదనపు ఖర్చును గురించి చింతపడము.

లిప్టన్స్



హిమాలయన్ బ్లెండ్
కోరిన డార్జిలింగ్ టీ

LTA 997

ధిమోసిన్
జీవితమును నిరపాయ మొనర్చును

సంవత్సరాలకొలదీ కావించిన విస్తార పరిశోధన, కష్టతర పరిశ్రమ ఫలితముగా చిగుళ్లనుండి కారెడు రక్తము నాపుటకు, కదులుచున్న దంతములకు అ మోఘ ఔషధమైన ఈ 'ధిమోసిన్' లోకమున కర్పించుచున్నాము. చిగుళ్లనుండి రక్తము, కదిలి వదులుగానున్న దంతములు, సందులనుండి, పండ్ల మూలములనుండి కారెడు చీము, మొదలగునవి అపాయకరములైన వ్యాధులగు, వయోరియా, చీముకారుట, దీర్ఘ మలబద్ధకము, తీవ్రమైన కడుపునొప్పి, కీళ్లమంటలు, చర్మ వ్యాధులుగా మారునని, ప్రముఖులైన వైద్యశాస్త్ర పండితులు చెప్పుచున్నారు.

కాని, సకాలములో 'ధిమోసిన్' యుపయోగించినట్లయితే హానికరములైన వ్యాధులనుండి రక్షించి, ఏవిధమైన ఆరోగ్యభంగము కలుగకుండ కాపాడును. దీని పునరుజ్జీవన గుణములు ప్రమాదహేతువగు వ్యాధుల పెరుగుదలను అరికట్టి, నోటిని శుభ్రముగా నుంచును. ఇది దంతములకు కాంతిని చేకూర్చి, బలిష్ఠములైన చిగుళ్లను పెంచును.

Gargle, Spray or rinse with "DIMOSIN" the sure cure for all dental and mouth troubles.

సోల్ ఏజెంట్లు:-టి. ఎం. తాకూర్ & కంపెనీ, 48, చర్చిగేట్ స్ట్రీట్, బొంబాయి.

ఇండియా గవర్నమెంటు

కన్‌వర్షనుకు
ఆఖరు తేదీ
హెచ్చించుట

ఈ క్రింద పేర్కొనబడిన ఋణముల కన్‌వర్షనుకు సౌకర్యములు 1946 సెప్టెంబరు 30 వ తేదీ నుండి, 1946 సం॥ అక్టోబరు 14 వ తేదీ వరకు హెచ్చించబడినవి.

$3\frac{1}{2}$% నాన్-టర్మినబుల్ లోనులు

1842-43; 1854-55; 1865; 1879 మరియు 1900-1 సంవత్సరాలవి దిగువ ఋణములకు

(1) 1946 సం॥ పు 3% కన్‌వర్షన్ లోన్
ఇన్యూఖర రూ 100 (నామినల్) కు 100 రూపాయలు.
లేక
(2) 1976 సం॥ పు $2\frac{3}{4}$ % లోన్
ఇన్యూ వెల రూ 100 (నామినల్) కు 99 రూపాయలు.

స్టాక్‌ఎక్స్ఛేంజీ ఇండియా ప్రభుత్వమువారి, ఆర్థికశాఖవారిచే ప్రకటింపబడినది.

AC 149

ప్రెమీర్ ఆటో మోబైల్సు లిమిటెడ్, బొంబాయి.

భారత ప్రభుత్వమువారు ఆటోమొబైల్సు అమ్మకమునకు కంట్రోలును తొలగించి యుండినప్పటికినీ, ధరలను నిర్ణయించుటలో వార్ ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటువారు యిచ్చినదాకా అవలంబించిన సూత్రములనే ప్రాతిపదికగా ప్రెమీర్ ఆటోమోబైల్సు లిమిటెడ్ వారు యికముందు గూడ అవలంబింప గలరని తెలియజేయుటకు ప్రెమీర్ ఆటోమోబైల్సువారు సంతసించుచున్నారు.

ధరలలో ఏ విధమైన అక్రమ హెచ్చింపులు ఉండబోవని ప్రజలకు కమ్మకముగా ప్రెమీర్ ఆటోమొబైల్సు వారు నొక్కి చెప్పగోరుచున్నారు.

తిరుత్తని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో హరిజనులకు ప్రవేశం

బహిరంగసభలో సవర్ణులు ఎకగ్రీవ సమ్మతి

తిరుత్తని, అక్టోబరు 7: చెన్నరాష్ట్ర ప్రభుత్వహిందూదేవాదాయములమంత్రి కె. కోటిరెడ్డిగారు నిన్నటిదినము మధ్యాహ్నము 11-30 గంటలకు తిరుపతినుండి ఇక్కడికి విచ్చేసిరి. తిరుత్తని పంచాయతి బోర్డు అధ్యక్షులును, చిత్తూరుజిల్లా కాంగ్రెసు సంఘకార్యదర్శులునగు శ్రీ డి. మునిరత్నం నాయుడుగారును, శ్రీయుతులు పి. గోపాలరెడ్డి, వి. కె. కృష్ణమాచారి, వి. దొరస్వామిశెట్టి, ఇ. నారాయణాచారి, జి. దొరస్వామినాయుడు ప్రముఖులనేకులును, పంచాయతి బోర్డు, జమీందారైతు మహాజనసంఘము, సేవాతత్పర యువజనసంఘముల సభ్యులును ఉద్యోగులు పోలీసు లాదిగాగల వారనేకులును మంగళమేళములు, బ్యాండు వాద్యముల తోడను తిరుత్తని పంచాయతిబోర్డు పరిహద్దులలో నగరిరోడ్డుకూడలివద్ద మంత్రిగారి నెదుర్కొని స్వాగతమొసగి పుర వీధులనుండా గొప్పయూరేగింపుతో పంచాయతిబోర్డుభవనమునకు తీసికొనిపోయిరి. అటనుండి వేళమైన పెద్దసభలో మంత్రి కోటిరెడ్డిగారికి పంచాయతిబోర్డు వారు సన్మానపత్రమును, తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవాలయ జీర్ణోద్ధరణ సంఘమువారొక విజ్ఞాపనమును సమర్పించిరి. మంత్రిగారు ఈరెండు సంస్థలవారికిని ఉచితరీతిని ప్రత్యుత్తర మొసగిరి. మధ్యాహ్నంమంత్రిగారు వారి కార్యదర్శియగు శ్రీ ఆర్. వెంకటరెడ్డి, శ్రీయుతులు యం. అనంతశయనయ్యంగారు, కె. వరదాచార్యులు, డి. మునిరత్నంనాయుడు, పి. గోపాలరెడ్డి మున్నగువారితో గలసి తిరుత్తనికి పదిమైళ్లదూరమున నున్న రామనగర వ్యవసాయసంస్థవద్దకు వెళ్లిరి.

రామనగర సందర్శనం

రామనగరమనెడి నామముతో సుమారు నూరు ఎకరముల భూమిని చక్కబెట్టి వ్యవసాయమునకు పైరుల పెంపకమునకు, ఫలవృక్షముల ప్రతిష్ఠాపనమునకు, తోటలకు, దొడ్లకు వీలుకలుగించి శ్రీ పి. వి. సుందరవరదులు బి. ఎ. ఎల్.ఎల్.బి.గారు వ్యవసాయసంస్థగా జేసిరి. గౌ॥ మంత్రిగారు తదితరబృందము సాయంత్రము 3 గంటలకు అక్కడచేరిరి. చిత్తూరుజిల్లా కలెక్టరు, చంద్రగిరి డెప్యుటికలెక్టరు, జిల్లా వ్యవసాయశాఖాధికారి, తిరుత్తని డివిజన్ డిప్యుటీ తహశీల్దారు మున్నగు ఉద్యోగులును, ఆ పరిసర గ్రామాదుల రైతులనేకులను రామనగరమునకు చేరిరి. మంత్రిగారు అచటి భూములను, నూతన మంగా త్రవ్వుచుండెడి బావులను తనిఖీ జేసిరి. అటుతరువాత మంత్రిగారు శాస్త్రోక్తముగా అచటి భూమిలో ఫలవృక్షములను ఒత్తాయి చెట్లను నాటిరి. ఆ తరువాత అచట నిర్మింపబడియుండిన పందిరియందు శ్రీ కె. వరదాచార్యులుగారి యాజమాన్యమున బహిరంగసభ యొకటి జరిగినది. ఆ సభలో మంత్రి కోటిరెడ్డి, జి. వెంకటరెడ్డి, యం. అనంతశయనయ్యంగారు, కె. వరదాచార్యులుగారలు శ్రీ సుందరవరదులుగారి పట్టుదలను, కృషిసాయాదర్శములను, ఆ నాటి తమ ప్రతిష్ఠాపనోద్యమమును ప్రశంసించి ఆశీర్వదించిరి. తర్వాత మంత్రిగారు బయలుదేరి సరల నాటి సాయంత్రము తిరుత్తని చేరిరి.

తిరుత్తనిచేరి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కోవెలకు బయలుదేరి దేవాలయమునకు కొండనెక్కిపోయెడి మెదటి తావున మండపనిర్మాణమునకు శాస్త్రరీతిని శంఖుస్థాపన మొనర్చిరి. కొండనెక్కిపోయెడి సోపానములదారిమీద మధ్యభాగమున బ్రహ్మదొనవద్ద వేరొక మండప ప్రతిష్ఠాపనమునకు శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారు శంఖుస్థాపన మొనర్చిరి. అటుతరువాత మంత్రిగారు తమ కార్యదర్శి రెడ్డిగారు, తదితర మిత్రులతో గలసి దేవాలయమునకు వెళ్లి శ్రీ స్వామివారిని సందర్శించి దేవాలయ ఎగ్జిక్యూటివు అఫీసరు శ్రీ జి. దొరస్వామి నాయుడుగారు దేవాలయ మర్యాదలతో మంత్రిగారిని గౌరవించిరి.

బహిరంగసభ

అటైన కోటిరెడ్డిగారు స్థానిక సినిమా హాలులో జరిగిన బహిరంగసభకు విచ్చేసిరి. ఆ సభకు శ్రీ వి. సుబ్బానాయుడుగారు అగ్రాసనత వహించిరి. రెండువేలమంది ప్రజలు మిక్కిలి ప్రశాంతముగా హర్షధ్వనియుండిరి. ఆ సభలో తిరుత్తని తాలూకా కాంగ్రెసుసంఘమువారొక సన్మానపత్రమును, తిరుత్తని జమీందారైతు మహాజనసంఘమువారొక విజ్ఞాపన పత్రమును మంత్రిగారికి సమర్పించిరి. ఆ సన్మాన, విజ్ఞాపన పత్రములలో నేటి జమీందారీ విధానమును తక్షణము రద్దు గావింపవలెననియు, అంతవరకు వేచియుండక తిరుపతి దేవస్థానముల ఎస్టేటును తక్షణము ప్రభుత్వమువారు స్వాధీనమొనర్చుకొని రైతులనిష్కాంతమును ప్రసాదించి పెట్టి రైతుల నుద్ధరింపవలెననియు, నేటి తిరుపతి దేవస్థానముల కమిషనరును తీసివేసి అతడి స్థానమున అనధికారప్రముఖుడొక్కరిని కమిషనరుగా నియమింపవలెననియు ఉద్ఘాటించిరి.



ప్రప్రథమమున శ్రీవెంకటరెడ్డిగారు ప్రసంగించుచు, కాంగ్రెసు పూర్వచరిత్రమును, మదరాసు మంత్రాంగము, వారి కార్యక్రమములు-ఢిల్లీ తాత్కాలిక జాతీయ ప్రభుత్వ నిర్మాణము-ఖద్దరగస్కీము-మద్యపానవిషేధమాదిగాగల విషయములను గూర్చి వివరించిరి. తరువాత మంత్రిగారు నాటి సన్మానములకు కృతజ్ఞతను వెల్లడించుచు, మదరాసు మంత్రాంగము వారివిధులు-ప్రజల సహకారమును గూర్చియు, మద్యపానవిషేధోద్యమమునుగూర్చియు, హరిజనుల దేవాలయ ప్రవేశములను గూర్చియు గంభీరముగ ఉపన్యసించుచు మద్యపానవిషేధమువల్ల ప్రజలు చూపవలసిన పట్టుదల-సహకారములను వివరించిరి, జమీందారీవిధానము రద్దుకాగల దనియు, అట్లు రద్దగుటకు కొంతకాలవిలంబనమగు చో-భూమిశిస్తులు రైతులకు తగ్గించి పద్ధతులమీద సేర్పరచెడి సవరణచట్టము సత్వరము రాగలదనియు, అదియు కాకపోతన్న తిరుపతిదేవస్థానము ఎస్టేటును ప్రభుత్వమువారు తీసికొనవలెననవిమయ మీవరకే ప్రస్తావనయందున్నది గావున తక్షణమే ప్రభుత్వము స్వాధీనము గావించుకొనగల దనియు సెలవిచ్చిరి.

హరిజనుల దేవాలయప్రవేశము

తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవాలయమున హరిజనుల ప్రవేశమునకు వీలు గల్పింపవలయునని స్వాగతపత్రములందేగాకుండ, సభికులలో నలేకులు మంత్రిగారి నర్థించిరి. మంత్రిగారు సభవారి నీవిషయముపై ప్రశ్నింపగా అందరును హరిజనప్రవేశమునకు అనుకూల్యతను బ్రదర్శించిరి. ఆ నిండుసభలో దేవాలయ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారును తమ అంగీకారమును వెలిబుచ్చిరి. ఈసందర్భమున సభలో కరతాళధ్వనులు మిన్నుముట్టినవి. అటు పిమ్మట శ్రీయుతులు పి. గోపాలరెడ్డి, డి. మునిరత్నంనాయుడు, యం. నాగస్వామి నాయుడు, కె. వి. గఫూర్‌సాయబుగారలు గూడ మాట్లాడియుండిరి. వందనసమర్పణములతో రాత్రి 10 గంటలకు సభ ముగిసెను.

భూస్వామి, తిరుత్తని జమీందారైతు మహాజనసంఘ కార్యదర్శి శ్రీ పి. గోపాలరెడ్డిగారియింట నాటిరాత్రి మంత్రి కోటిరెడ్డిగారికి విందొసగబడెను.

బొబ్బిలితాలూకాలో దేవాలయ ప్రవేశము

బొబ్బిలి, అక్టోబరు 7: అక్టోబరు 5 తేదీన విశాఖపట్నం జిల్లా, బొబ్బిలి తాలూకా బలిజపేట యందలి శ్రీ వెంకటేశ్వర దేవాలయములోనికి హరిజనులకు ప్రవేశ మొసంగిరి. శ్రీ ఎస్. గురువులు ఎస్. ఎల్. ఏ. గారు దేవాలయము లోనికి హరిజనులకు ప్రవేశ మొసంగు ఉత్సవము జరిపిరి. ఈ జిల్లాలో హరిజనులకు ప్రవేశ మొసంగబడిన మొదటి దేవాలయ మిదియే. తన గ్రామములో అస్పృశ్యతను నిర్మూలించుటకును, హరిజనోద్ధరణకై కృషిచేయుటకును దేవాలయ ధర్మకర్త శ్రీ బి. సరయ్యగారు శపథము చేసిరి.

(యు. ప్రె.)

చిత్తూరుజిల్లా రాజకీయ బాధితుల మహాసభ

ఈ జిల్లాలోని రాజకీయ బాధితులు సుమారు 100 మందికి తమకు గల కొరతలను దీర్చుకొనుటకై యీదినము చిత్తూరు కాంగ్రెసుఆఫీసు భవనములో మహాసభను సమావేశపరచిరి. గౌ॥ మంత్రి శ్రీ కోటి రెడ్డిగారు మహాసభను ప్రారంభించుచు, సదుద్దేశ్యములతో దేశస్వాతంత్ర్యమునకై నానాకష్టములకు గురియైన బాధితుల త్యాగమును కొనియాడి, వారి రట్టియుద్దేశ్యములతో దేశసేవ చేయుచుండినవారలకు తప్పక మంచి గుర్తును అని చెప్పిరి.

అనంతరము శ్రీ డి. శ్రీనివాస అయ్యంగారు ఆహ్వానసంఘము తరఫున ప్రతినిధులను, తదితరులను ఆహ్వానించి, శ్రీ కల్లూరు సుబ్బారావుగారిని అధ్యక్షులుగా నుండ కోరిరి.

అధ్యక్షులు రాజకీయబాధితులకు తగు సలహాల నిచ్చుచు, వీరు పదవులకు ప్రాకులాడుచుండిన, చేసిన త్యాగము నిరర్థకమగుననియు, సైహోపండితుడు మున్నగు మహానాయకుల మనస్సును కలతబెట్టినవారగుదురనిన్ని చెప్పి, త్యాగమే, ధర్మమని, యెంచి పనుల చేయుచుండిన క్రమేణ ఫలితం కలుగునని యుద్బోధించిరి.

శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారున్నూ ఉపన్యసించిరి.

పట్టణ వార్తలు

చెన్నపురి ఆంధ్రమహాసభ
రాజమన్నార్‌గారి అధ్యక్షత

మద్రాసు, అక్టోబరు 7: చెన్నపురి ఆంధ్రమహాసభ సర్వసభ్య సమావేశం మొన్న శనివారంనాడు జరిగినప్పుడు ఈ కిందివారిని 1946-47 సంవత్సరానికి కొత్త కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు: న్యాయమూర్తి పి. వి. రాజమన్నారుగారు అధ్యక్షులు; న్యాయమూర్తి వి. గోవిందరాజాచారి, రావుబహదూర్ ఎం. నరసింహం పంతులు, మదనగోపాల్ నాయుడు, కె. వెంకటస్వామినాయుడుగారలు ఉపాధ్యక్షులు; ఎం. రామానుజరావునాయుడు- వి. వెంకట శేషయ్యగారలు ప్రధాన కార్యదర్శులు. ఇ. దామోదరం నాయుడుగారు కోశాధిపతి.

వీరుగాక వివిధ శాఖలకు 11 మంది సభ్యులు వున్నారు. సారస్వత శాఖకు చిల్లా సత్యనారాయణగారి అధ్వర్యం.

అమెరికా జొన్నల నిర్బంధం

భోజనంహోటల్లు, కాఫీహోటల్లకి రేమనులో 20% వంతు అమెరికా మొక్కజొన్నలు (పిండికాదు) విధిగా యివ్వాలని, అది వలదన్నవారికి మిగతా రేమను కూడ నిరాకరించవచ్చని రెవెన్యూ బోర్డువారు ఉత్తరువు చేసిరి.

బిస్కటు ఫ్యాక్టరీలు, యితరములకు 25% లకు తక్కువ కాకుండా మెయిజు యివ్వబడును. రొట్టెలుచేయు త్రెడు చేకరీలకు, విద్యార్థి వసతిగృహాలకు, పారిశ్రామిక ఫలహారశాలలకు జొన్నల నిర్బంధంలేదు. కాని వారు యిష్టమున్నచో జొన్నలుకాని, పిండికాని తీసుకొనవచ్చు. ఈ ఉత్తరువు రేషనింగు అమలు నందున్ని అన్ని ప్రాంతాలకు వర్తించును.

మద్రాసులో పాఠశాల

మద్రాసునగరంలో పాలపొడిని పాలుగా చేసి పంచటానికి 8 లక్షల రూపాయలు పెట్టి ఫ్యాక్టరీని పెట్టడానికి ఏర్పాట్లు చేశారు. సింహళానికి ఒక అనుభవజ్ఞుణ్ణి గూడా పంపారు.

దీపావళికి బట్టలు రావు

బొంబాయినుంచి 6 వేలుపైగా బట్టలబేళ్లు రావలసిన దీపావళికి రావనీ, మతకలహాలే ఇందుకు కారణమనీ తెలుస్తోంది.

పత్రికావిలేఖరులకు జీప్‌లు

మంత్రులూ, పార్లమెంటరీ కార్యదర్శులూ జిల్లాలలో సంచారం చేసినప్పుడు వారితోటి పత్రికావిలేఖరులకు కలెక్టర్లు జీపులు సప్లయి చెయ్యాలని మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తర్వులు చేశారు.

వసతిగృహాలకు గ్రాంటులు

మదరాసు ప్రభుత్వంవారు అనాథశరణాలయాలు, విద్యార్థి వసతిగృహాలకు యిస్తున్నగ్రాంటు తలసరి రూ 6 నుండి 8 వరకు పెంచినట్లు ఉత్తరువు చేసిరి.

ఉపాధ్యాయుల శిక్షరద్దు

1942 ఉద్యమంలో పాల్గొన్నారని, స్పెషలాఫీసరుల ఉత్తరువులకు విరుద్ధంగా 1942 సెప్టెంబరు 9 న మధుర బోర్డు ఎలిమెంటరీ పాఠశాలలను మూసివేసినది కొందరు ఉపాధ్యాయులకు అప్పటి ప్రభుత్వంవారు శిక్షలు విధించియుండిరి. ప్రభుత్వంవారు యిట్టి కేసుల విచారించి శిక్షలు రద్దుచేసిరి.

బియ్యంమరల తనిఖీ

బియ్యం మరలలో (రైసు మిల్లులందు) జరిగే నేరాలను పరిశీలించి కేసు చేయు అధికారం, దొంగవ్యాపారం, లంచగొండితనం పట్టుటకు నియమింపబడిన ప్రత్యేక పోలీసు విభాగానికి ఒప్పంగుచు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

నరక అభివృద్ధి సంఘానికి ఎన్నిక

నగర అభివృద్ధి సంఘానికి ఇద్దరు సభ్యులను ఎన్నుకోటానికి కార్పొరేషను సభను యీ నెల 21 తే దానికి డిప్యుటీ మేయరు సమావేశపరచియున్నారు.

గ్రామాభివృద్ధి కేంద్రాలు రద్దు

ప్రభుత్వ మాజీ పార్లమెంటరీ సెక్రటరీ శ్రీ వెన్నలగంటి రాఘవయ్య ఆనీ ప్లాంటు డెవలప్‌మెంటు కమిషనరు టి. వి. బాబూరావుగారలు 10 వ తేదీన ఒంగోలు, 11 వ ఒంగోలు ఫిర్కా, గ్రామాలు 12 వ బెజవాడ 13 వ వరకు అక్కడఉండి ఫిర్కా గ్రామాలు, 14 వ ఏలూరు, 14, 15 వ దులూరు ఫిర్కా, 16 వ రాజమండ్రి, 16, 17 రాజమండ్రి ఫిర్కా, 18, 19 తుని, ఉరట్ల ఖాదీకేంద్రాలు పర్యటించి మద్రాసు చేరుకుంటారు.

వన్నెపిల్లలి చర్మము వలెవెయును

పసిబిడ్డ చర్మమువలె ఎన శరీరంగూడ నున్నగా, మెత్తగా మొకమలువలె వుండాలని ప్రతి యువతీ అభిలషిస్తుంది. శరీరమృదుత్వం, నిజముగా సౌందర్యమునకు అనుకూలమైనది. దేహానికి శోభ, స్థిర మార్దవము కలిగించునట్లుగా వెల్వెట్ స్నో & క్రీమ్ తయారుచేయబడినది.

పి.ఎమ్. బగ్చి అండ్ కంపెనీ లిమిటెడ్
కలకత్తా బొంబాయి

ఇండియా స్వంతము
మీ స్వంతం కూడ.

వార్ధక్యమునగూడ యువకుడవుకమ్ము

చర్మాన్నంటుకొనియున్న నీ రోగిష్ఠి యాకారమును చూచి ప్రజలను అపహసింపనీయకు

యౌవనమును తిరిగి ఖరీదు
ఖరీదుకు యౌవనము

నీకు-జీవశక్తి అల్పప్రమాణములో ఉన్నా, నీవు-బలహీనుడవైనా, కృశించినా, అలసట నందినా, ఒకవేళను నోజులపాటు 'రెజువిన్' వాడిచూడుము శీర్ణమైన యీ శరీరానికి అమృతములైన ద్రవ్యముల నన్నిటిని 'రెజువిన్' సమకూర్చగలదు. నరాలకూ రక్తానికీ, సహజమూ, శాస్త్రీయమూ అయిన విటమిన్ ఆహారాన్ని అందించగలదు.

'రెజువిన్' ప్రతి ముఖ్యాంగమునకు ప్రసరించి నిర్జీవములైయున్న అవయవాగ్రంథులను బలపరచును. అకాల వార్ధక్య లక్షణమైన దేహ నిస్సారతను నిరోధించి, ప్రతి రక్తకణాన్నీ నూత్నజీవశక్తితో నింపును.

'రెజువిన్' చికిత్స 2 విధములు. లోనికి, పెలుపలికి, వాడవచ్చును. నీలిలో నెట్టి రసాయన ద్రవ్యములు లేవు. ఇది కేవలము మూలికలతో తయారు కాబడినది.

'రెజువిన్' వైద్యులందరూ పేర్కొనుటవలన పేలమంది యుపయోగించుచున్నారు. ఏమంచు పనిచేయకపోయినా, 'రెజువిన్' సూత్రము అద్భుతముగా పనిచేయును. ఎక్కడన్నా ఒక యింట్లో దీనిని వాడితే చాలు, ఆవూరు వూరంతా దీనిని వాడుతారు.

పెల రూ 5/- ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.

AKSIRI DAWAKHANA, KLAN MAHAL,
(A. P.) POST BOX No. 41, DELHI.



ఆప్టికల్ ఫైన్స్

తలముమీది మను పుదనము, కచ్చితమైన కొలతలు కావల్సిన చోట ఆజాక్స్ ఆప్టికల్ ఫైన్స్ మేమున్నామని ఘంటా ప్రోగించి చెబుతవి. అద్దపు బిళ్లలను అరగతీయటానికి, మీది భాగాన్ని తయారుచేయటానికి ఉపయోగించబడుతవి. తోలుకు, చలువరాళ్లకు పట్టువంటి మనుపుదనము, తయారీ తీసుకు రావటానికి కూడా ఆజాక్స్ ఫైన్స్ ఉపయోగించబడుతవి.

అజాక్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్,
106, ఆర్మీనియన్ వీధి. మద్రాసు.
మేనేజింగ్ ఏజెంట్లు:
మురుగప్ప అండ్ సన్స్, మద్రాసు,
దక్షిణ ఇండియాకు సోల్ ఏజెంట్లు:
మెసర్సు మార్షల్ సన్స్ అండ్ కో. (ఇండియా) లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం. 141, మద్రాసు.

ACRISTO

దంతములు పరిశుభ్రముగా వుంచుటకు ఆధునిక దంతవైద్యులు రెండువిషయాలను సిఫారసుచేయుదురు

1. బ్రషు ఎల్లప్పుడు చిగుళ్లదగ్గరనుండి పంటి కొనలవైపు పంటిపందులతో కలుపుకొని తోమవలెను. అడ్డముగా యెప్పుడు తోముకొనగూడదు. ప్రతిమూడుమాసాలకు బ్రషును మార్చుచుండవలెను.

2. మంచిరకము టూత్ పేస్టును వాడుడు. "నీం టూత్ పేస్టు"నందు ఉపవేళ్లగుణము కలిసి వుండును. అది చిగుళ్లమీద బాగా పనిచేయును. మీ చిగుళ్ళు గట్టిపడి, దంతములు తెల్లగాను మెరుగుగాను వుండును. నీం టూత్ పేస్టు వాడుకలో పొడిమిగా వుండును.

"నీం" టూత్ పేస్టు
అలకత్తా కెమికల్

Neem
TOOTH-PASTE

COPYRIGHT, CALCUTTA CHEMICAL





INDIA TYRES

భోపాల్ ప్రతిపాదనలు

(8 వేజి తరువాయి)

మంతనాలు జరిపి అక్కడనుంచి సరాసరి జిన్నాగారి బసకు వెళ్లినారు. కాని జిన్నాగారు లీగ్ కార్యకర్త పమా వేశంలో పాల్గొనేందుకు లియాఖత్ అలీఖాన్ గారి బసకు వెళ్లిపోయారు. భోపాల్ నవాబుగారు ప్రత్యేకం మనిషిని పంపించి జిన్నాగారు వచ్చేవరకూ వుండి వారితో గంటన్నరకు పైగా మాట్లాడి తిరిగి గాంధీజీ బసకువెళ్లినారు.

అక్కడ కాంగ్రెస్ నాయకులు నెహ్రూ, పటేల్, రాజేంద్రప్రసాద్, ఆజాద్, రాజగోపాలాచారి గార్లు గాంధీజీతో మాట్లాడుతూ ఉన్నారు. భోపాల్ నవాబుగారుకూడా ఈచర్చల్లో పాల్గొన్నారు. ఈసంప్రతింపులు చాలాసేపు జరిగినవి.

భోపాల్ నవాబుగారు ఇక్కడ్నుంచి మళ్లీ జిన్నాగారి బసకు వెళ్లిపోయారు. అక్కడ జిన్నాగారితో అర్ధగంట మాట్లాడినారు.

సాయంకాలం మళ్లీ భోపాల్ నవాబుగారు గాంధీజీ బసకు వచ్చారు. రాత్రి 8-30 వరకూ కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు సాగించారు.

వారు వెళ్లిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్లమెంటరీ సబ్ కమిటీ సమావేశం జరిగింది. రాత్రి 9-15 వరకూ కాంగ్రెసు నాయకుల సమాలోచనలు సాగుతూనే ఉన్నవి.

నేటిమధ్యాహ్నం గాంధీజీ బసలో జరిగిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో జిన్నా నెహ్రూలు జాయింటుగా చేయవలసిన ప్రకటన ముసాయిదా చర్చింపబడినట్లు నమ్మకమైన వర్గాలద్వారా తెలియవచ్చిందని ఇండియన్ యునైటెడ్ ప్రెస్ విశేఖరి ఢిల్లీ విలేఖరి తెలియజేస్తున్నాడు. కాంగ్రెస్ లీగ్ అధ్యక్షులు కొన్ని విషయాలపై సమాధానానికి వచ్చినారనీ ఆ విషయముల క్రోడీకరించుతూ ఈ ప్రకటన తయారైనట్లుకూడా తెలుస్తున్నది.

కొన్ని విషయాలమీద కాంగ్రెస్‌కూ లీగ్‌కూ సమాధానం కుదిరింది. అయినా కూడా కాంగ్రెస్ లీగ్ ఒడంబడిక కుదిరిందని అనడానికికాకా బలమైన ఆధారాలు కనిపించడంలేదు. అయినా కేంద్ర మంత్రివర్గంలో ముస్లిం లీగ్ చేరడం విషయంలో ఎవ్వరికీ ఎలాంటి సందేహాలు ఉన్నట్లు కన్పించడములేదు.

నిన్న జిన్నాగారిని కలుసుకున్నప్పుడు నెహ్రూ కాంగ్రెస్ తరపున కొన్ని ప్రతిపాదనలను చేసినట్లు తెలుస్తుంది. ఆ ప్రతిపాదనలు జిన్నాగారికి పూర్తిగా అంగీకారమైనట్లు కన్పించదు. అంచేత ఆ ప్రతిపాదనలలో జిన్నాగారికి తృప్తి నివ్వగల మార్పులను చేయడం గురించే ఈ రోజంతా భోపాల్ నవాబుగారు కాంగ్రెస్-లీగ్ నాయకులతో అనేక దఫాలు చర్చలు సాగింపవలసివచ్చినది.

వీటన్నింటి ఫలితంగా ఆఖరుకు తేలిన పర్యవసానం ఏమంటే సమాధానం కుదరవలసిన విషయాలు రెండే రెండు ఉన్నవని ముస్లింల విషయంలో కాంగ్రెస్, లీగ్ లస్థాయి, మంత్రివర్గం జాయింటు బాధ్యత. జిన్నాగారు జాయింటు సంప్రతింపులకు ఒప్పుకుంటున్నారేగాని, జాయింటు బాధ్యతి సూత్రాన్ని అంగీకరించడములేదు. కాంగ్రెస్ వారు మంత్రివర్గం జాయింటు బాధ్యత విషయంలో చాలా పట్టుదలగా ఉన్నారు. అయితే ఏ నిర్ణయం అయినా వీలైనంతవరకు మంత్రివర్గ సభ్యులందరి సమ్మతిపైనే జరుగ గలదని హామీ ఇస్తామంటున్నారు కాంగ్రెసు నాయకులు.

ఇక ముస్లింలీగ్ స్థాయి విషయంలో కాంగ్రెసు వైఖరి ఇలావున్నది. కాంగ్రెస్ భారతదేశమందలి వివిధమతస్థుల, వర్గీయులకు ప్రాతినిధ్యం వహించగలదు అని జిన్నాగారు అంగీకరించేపక్షంలో ముస్లిం లీగ్ ముస్లింలలో అధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహింపగలసంస్థ అని తాము అంగీకరిస్తామని కాంగ్రెసువారు అంటున్నారు. ఈ రెంటి విషయంమీదనే ఇవాళంతా సంప్రతింపులు జరిగాయి. రేపు సాయంకాలానికి ఆఖరుఇటో తేలిపోవచ్చు. అంచేతనే కావచ్చు ముస్లిం లీగ్ కార్యవర్గం రేపు మొదట అనుకున్న ప్రకారం ఉదయం గం 10-30 లకు గాక సాయంకాలం 6 గంటలకు సమావేశమౌతున్నది.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

కాంగ్రెస్ - లీగ్ సమాధానం కుదిరే పక్షంలో అట్టి సమాధానాన్ని ఆమోదించుటకు, సమాధానఫలితంగా ఏర్పడు కొత్త పరిస్థితుల చర్చించుటకు కాంగ్రెస్ కార్యవర్గం త్వరలో ఇక్కడే జరుగవచ్చునని తెలుస్తున్నది.

జిన్నా - నెహ్రూ సంప్రతింపులకు భోపాల్ నవాబుగారొక ప్రాతిపదికను తయారుచేసినారనీ, దానిమీదనే ఇంతవరకూ సమాలోచనలు జరుగుతూ ఉన్నవనీ ఇండియన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు. ఈ ప్రాతిపదికను గాంధీజీ, జిన్నా లిరువురూ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

భోపాల్ నవాబుగారు తయారుచేసిన ప్రతిపాదనలు ఈవిధంగా ఉన్నట్లు ఇక్కడ ఊహిస్తున్నారు. ముస్లింల ప్రతినిధిసంస్థ ముస్లిం లీగ్ అని గుర్తించాలి. అయితే కాంగ్రెస్ కేంద్రప్రభుత్వసభ్యులుగా తన వాటాస్థానాలకు తన ఇష్టంవచ్చిన వారిని నియమించుకోవచ్చును. జాతీయముస్లింను చేర్చే విషయంలోనూ, జాయింటు బాధ్యత విషయంలోనూ సమాధానం ఇంతవరకూ కుదరకపోయినా, లీగ్, కాంగ్రెస్ వర్గాల్లో హర్షధ్వనాలు గురించి ఆశాభావమే గోచరిస్తూ ఉంది.

కామన్సుచర్చ వాయిదా

భారతసమస్యను గురించి కామన్సు సభలో జరుగవలసిన చర్చ ఈమాసంలో జరుగదనీ, నవంబరు సమావేశానికే చర్చ వాయిదా పడవచ్చుననీ రాయిటర్ లండన్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈవిషయమై ప్రభుత్వ ప్రతికూలపక్ష నాయకులకు చర్చలు జరుగుతూ ఉన్నవి. ఇరువురికీ సమాధానం కుదిరితే త్వరలోనే ఒక అధికారప్రకటన వెలువడవచ్చును.

ఢిల్లీలో ప్రస్తుతం సాగుతూఉన్న సంప్రతింపులు సాఫీగా నడవడానికి వీలు గావట్టి అవరోధాలను ఎవ్వరూ కల్పించరాదని లండన్ రాజకీయవర్గాల అభిప్రాయం. అందుకే ఇండియాచర్చను నవంబరుకు వాయిదావేయడం అవసరం అని బ్రిటిష్ ప్రభుత్వసభ్యులుకోరుతూఉన్నారు బ్రిటిష్ రాజకీయజ్ఞులందరూ ఢిల్లీ సంప్రతింపుల ఫలితాలను ఆత్రంగా నిరీక్షిస్తున్నారు.

పారిస్ సభ

(1-వ పేజి తరువాయి)

కూడా ఐక్యతయే పునాది కావాలి" అని అన్నాడు. ట్రిస్టీ సమస్యగురించి ప్రస్తావిస్తూ బెవిన్ ఇలా చెప్పాడు:—"ఈ సమస్య ఎప్పటికైనా పరిష్కారమౌతుందా అంటేను ఒకప్పుడు శంకించాను. ఇంగ్లండు అమెరికాలు ట్రిస్టీని యుగోస్లావియా కిచ్చివేయకుండా అంతర్జాతీయప్రదేశంగా చయ్యడానికి ప్రయత్నించడం, యూరపులో ఒకమిలిటరీ ఆశ్రయాన్ని సంపాదించుకోడం కోసమేనని స్లావ్ దేశాలు ఆరోపణచేసినవి. ఈ ఆరోపణలు నిరాధారమైనవి. ట్రిస్టిలో మేము మిలిటరీ దృష్ట్యా ప్రత్యేకసౌకర్యాలు ఏమీ సంపాదించ గోరడంలేదు. ఈ నిరాధారమైన ఆరోపణలు ఇకముందు పునరావృత్తం కావని ఆశిస్తున్నాను. యుద్ధములో సాధించిన విజయమునకు కాపాడదని మేము కృతనిశ్చయులమై యున్నాము."

పారిసు, అక్టోబరు 8: ప్రస్తుతం చేసుకున్న ఏర్పాట్లు ప్రకారం జరిగితే, విదేశాంగ మంత్రులు 5 యూరోపియదేశాల సంధి పత్రాల విషయమై అంత్య నిర్ణయాలు చేయడానికిగాను నవంబరు మొదటి వారంలో న్యూయార్కులో సమావేశమౌతారు.

పారిసులో విదేశాంగ మంత్రుల ప్రతినిధులు నిన్న సమావేశమై ఈ నిర్ణయానికి వచ్చారు.

వచ్చే సోమవారంలోగా విదేశాంగ మంత్రులు నలుగురు సమావేశమై ఈ విషయమును పునరాలోచన చేస్తారని తెలుస్తున్నది.

పారిస్ సమావేశంలో జరిగిన నిర్ణయాలను పురస్కరించుకొని 5 సంధి పత్రాలను ఒక ఆకారంలోకి తీసుకురావడానికిగాను అగ్రరాజ్య చతుష్టయ ప్రతినిధులతోకూడిన ఒక రచనాసంఘమును (డ్రాఫ్టింగ్ కమిటీ) స్థాపించవలెనని, విదేశాంగ మంత్రుల ప్రతినిధులు నిన్న నిర్ణయించారు.

విదేశాంగ మంత్రులు జర్మనీ విషయమై చర్చలు ఎప్పుడు ఎక్కడ ప్రారంభించేదీ ఇంకా నిర్ణయము కాలేదు. అని అధికార రిత్యా నేడు ప్రకటింపబడింది.

నెహ్రూ సరిహద్దు సంచారం

పెషావర్‌లో స్వాగత సన్నాహాలు

పెషావర్, అక్టోబరు 8: కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈమాసం మధ్యలో సరిహద్దు రాష్ట్రానికి రానున్నారు. ఆ రోజున ఆయనకు ఘనమైన స్వాగతం ఇవ్వడానికి ఇక్కడ సన్నాహాలు చేసున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ సేవకులందరూ ఈ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నులై ఉన్నారు. పండిట్ నెహ్రూ రాష్ట్ర ప్రధాని డాక్టర్ ఖాన్ సాహెబ్‌తో బసచేస్తాడని తెలుస్తున్నది. పీరు పర్దార్ యూనిలోని 'రెడ్ షర్టు' శిక్షణ శిబిరాన్నికూడా చూస్తారు. పెషావర్‌కు ఇది 16 మైళ్లదూరంలో ఉంది. ఈ 16 మైళ్ల రోడ్డువెంటా, ఇరువైపులా రెడ్ షర్టు వలంటీరులను ఉంచడానికి కూడా ఏర్పాట్లు జరిగినవి.

నెహ్రూ సరిహద్దుప్రాంతం సంచారం గురించి చర్చించుటకుగాను సరిహద్దురాష్ట్ర గవర్నర్ సర్ జోలఫ్ కారోగారు రేపు ఢిల్లీ వెళ్లుతున్నారు. అక్కడ పండిట్ నెహ్రూను కలుసుకుంటారు.

పెనుగొండలో పోలీసు కాల్పులు

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, అక్టోబరు 8: "ముత్తుపయి 12 గురు హిందువులు 7 గురు ముస్లిములు గాయపడిరి. కర్రలు, రాళ్లు తుపాకి గుండ్లవారికి దెబ్బలు తగిలినవి. కాని పోలీసువారు రుపాకులు కాల్పుటవల్ల ఎవరు గాయపడలేదు. గుంపులో కేవలం గుండ్లు ప్రేల్చిరి." అని అనంతపురం జిల్లాలో పెనుగొండయందు 5 వ తేదీ రాత్రి హిందూ ముస్లిము కొట్లాట గూర్చి మదరాసు ప్రభుత్వమువారు ప్రకటించిరి.

"ఏజయదశమి (5 వ తేదీ) రాత్రి 7 గంటలకు హిందూదేవతా విగ్రహాల ఊరేగింపు రామస్వామిదేవాలయం నుండి జమా మసీదున్న పెద్దబజారువీధి గుండా దక్షిణ చివరను మళ్లించెట్టు క్రిందకు పోయెను. పోలీసు బందోబస్తుగలదు. అక్కడపూజయినాక తిరిగి ఊరుగాకలి ఆంజనేయస్వామి వద్దకు వస్తూవుండగా, పీర్లచావడివద్ద ఒక ముస్లిము పలువురిని పంటనుంచుకొని, తాళాలు వాయించరాదనెను. వివాదం జరిగెను. వెంటనే ముస్లిముల వెనుకనుండి చావడ్డీ కప్పుపై నుండి రాళ్లుపడినవి. రెండుపక్షాలవారు జయధ్వానాలు చేయుచుండిరి. ఎక్కువ రాళ్లు పడినవి. ముస్లిములు పంచాయతీ బోర్డు ఆఫీసు వెనుకకుపోయి, రాళ్లువిసరసాగిరి. హిందువులునూ బదులుగ రాళ్లు వేసిరి. ఇరుపక్షాలమధ్య మేజిస్ట్రేట్లు పోలీసులు చిక్కుడిపోయిరి. లాఠీఛార్జి లాభం లేకపోయింది. క్విలాలూకా మేజిస్ట్రేటు, సర్కిలు సబుఇనస్పెక్టరులు కనిస్టేబులు దెబ్బతినిరి. పోలీసు జమానాల తుపాకులు పేల్చక తప్పిందికాదు. అంతట ముస్లిము గుంపు కనబడకుండా పారిపోయెను. ఎట్టి చిక్కులేక ఉత్సవం కొనసాగెను..... గాయపడినవారు ఆస్పత్రికి గొంపోబడిరి. తరువాత అంతా శాంతంగానుండెను. సాయుధ రిజర్వుపోలీసు కాపలాయుంది 144 సెక్షను అమలు జరుపబడెను. యాదంతం గూర్చి దర్యాప్తు జరగచున్నది." అని ప్రభుత్వ ప్రకటనలో గలదు.

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 8:

న్యూయార్కుదూది:	అక్టోబరు	38.90/38.90	నవంబరు 38.80/38.80
డిసంబరు	38.70/38.70	జనవరి	38.55/38.55
మార్చి	38.39/38.39	మే	37.93/37.93
జూలై	37.02/37.02	అక్టోబరు	35.50/35.50
డిశంబరు	33.10/33.10	జనవరి	33.00/33.00.
మార్చి	32.80/32.80.		

మిడ్లింగ్ హోజరు		39.72
మార్చి	(గరిష్ఠధర)	38.85
	(కనిష్ఠధర)	38.10

నేతాజీ మరణం

(1 వ పేజి తరువాయి)

ము దౌదానీస్యముమీది ఒప్పు మండిపోయిందనీ అతడు అన్నాడు.

భారతదేశంలో ప్లవం లేవదీయడానికి బోసును సాధనంగా వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో అతనిని రావించినప్పుడు మొట్ట మొదట చూపిన సౌజన్యాన్ని, గౌరవము, మృదుస్వభావంలో ఉండగా అతనిని యెడ చూపిన నిర్లక్ష్యము జపానీయ అధికారుల స్వార్థపరత్వానికి విస్పష్టమైన నిదర్శనాలనీ, ఇంతవైపరీత్యం తాసెక్కడా చూడలేదనీ అతడు అన్నాడు. బోసు ఎంత నిర్భీతిగా ప్రశాంతంగా బాధ కోర్చిందీ వర్ణిస్తూ, అతడిలా అన్నాడు:- ఒప్పుకాలి గాయాలైన వారు విపరీతంగా బాధపడుతారు. బాధకు తాళలేక హృదయవిదారకంగా పెడబొబ్బలు పెడతారు. కాని బోసు ఏమాత్రమూ చలించలేదు. దాహం అవుతోందని చెప్పి ఒక గ్లాసెడు నీళ్లుమాత్రం తాగాడు. తన భారతీయ కార్యకర్తలతో అతికష్టంమీద కొంత సేపు ప్రసంగించాడు. అనంతరం ఒక జపానీయదుబాసీని పిలిపించి దక్షిణ ఆసియాలో జపానుసేనానిగా ఉన్న జనరల్ టెరాషికి ఒక సందేశం వ్రాయించాడు. జపానీయడాక్టర్ను మార్ఫను ఇంజక్షను ఇమ్మన్నాడు.

ఇంజక్షను పుచ్చుకొన్న కొద్దిసేపటికి బోసుశరీరం ఆపాదమస్తకము ఒక్కసారి కంపించింది. మరుక్షణమే శరీరం కొయ్యబారి బిరుసుకుపోయింది. గుండె మళ్ళీ కొట్టుకోడానికి అనేకమందులు ఇంజక్షను చేశారు. కాని నిష్ప్రయోజనమైంది."

వస్త్రపరిశ్రమ

ప్రధాని ప్రకాశం ప్రకటన

మదరాసు, అక్టోబరు 9: ప్రధాని ప్రకాశంపంతులుగారు తమ వస్త్రపరిశ్రమ విధానంగురించిన విమర్శలకు ప్రత్యుత్తరముగా పత్రికాప్రతినిధులకు నేడిట్లు తెలిపిరి:

"ఇటువంటి విమర్శలు వస్తాయని ప్రభుత్వంవారికి ముందే తెలుసును. కాంగ్రెసు విధానముతోను ప్రస్తుత మదరాసు ప్రభుత్వంతోను ఏకీభవించనట్టివారే యిటువంటి విమర్శలు చేస్తున్నారని గమనింపదగును. ఇట్టి వారుకూడా కాలక్రమేణ ప్రభుత్వంవారి విధానమే సరియైనదీ న్యాయమైనదీ అని తెలుసుకోగలరు."

ఈమిల్లులు తగ్గించడంవల్ల వస్త్రములు తగ్గిపోయి ప్రజలకు యిబ్బంది కలుగదా అని ప్రశ్నింపగా ప్రజల అవసరములు ప్రభుత్వంవారికి తెలియుననియు వాడుక చేసుకొనేవారికి యబ్బంది కలుగకుండా దృష్టివహిస్తున్నారనియు ప్రధాని తెలిపెను. దానిగూర్చి పూర్తి ప్రకటన వేరొకటి విపరముగా వెలువడునని చెప్పిరి.

మంత్రి శ్రీ కుమారస్వామి రాజాగారు యీ ప్రభుత్వవిధానంతో ఏకీభవించ లేదని బహిరంగ సభలో నుడువుట గూర్చి సూచింపగా సదరు మంత్రిగారు యీ నిర్ణయం జరిగిన మంత్రివర్గ సభలో ఆనాడు హాజరై యుండిరనియు యిప్పుడు ప్రతికూలంగా ఎట్లు చెప్పిరో తనకు తెలియదని ప్రకాశంగారు అన్నారు.

IODISOL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచన సాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటి మూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. అందరు కెమిస్టులవద్దనూ, జనరల్ మర్చంటు స్టోరులలోను దొరకును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
తయారుచేయువారు: నెల సీసా ఒకటికి రు. 2/-

THE SOUTH-INDIAN MFG., CO., MADURA

పుష్పము మీ అదృష్టమును తెలుపును

ఏదైన పువ్వుపేరు వ్రాసి మీ పేరు, చిరునామాతో మాకు పోస్టుకార్డు పంపండి. రాబోయే 12 నెలలకు మీభవిష్యత్తును గూర్చిన వివరాలతో కవరుకు రూ 1-4-0 కు (తపాలా కర్చులు ప్రత్యేకము) మీకు పంపుతాము. ఆ వివరాలలో అనేకవిషయములతోబాటు ముఖ్యంగా మీ వ్యాపారలాభ నష్టాలు, ఉద్యోగములో అభివృద్ధి, నౌకరీ బదిలీ, పుట్టుక, వివాహము, ఆనందము, శారీరకబాధలు, దుష్టగ్రహబాధలనుండి రక్షింపబడుటకు మార్గము సూచింపబడును. ఒకసారి చూచినచో మా జ్యోస్యపు నిజాయితీ మీకు బుజువు కాగలదు. 6(2-70)

SHREE MAHAVIR SWAMI JYOTISH KARYALAYA,
(A. P. M.) KARTARPUR ((JULLUNDUR)

80 సంవత్సరములనుండి మోటారుకార్లు ఏ తొందరలేక మృదువుగా వెళ్లుటకు తోడ్పడిన పెట్రోలియమ్ సంబంధమైన తయారింపుల చిహ్నములు.

STANDARD-VACUUM OIL COMPANY
(The Liability of the Members of the Company is Limited.)

Copyright Standard-Vacuum Oil Company

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press
No. 7 Thambu Chetty Street, G. T. Madras.